శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# థ్యాంక్యూ సీఎం సార్, థ్యాంక్యూ విపిఆర్ సార్

### చిన్న పిల్లాడి ప్రాణాలు నిలిపిన సీఎంఆర్ఎఫ్
### లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ విజయవంతమయి ఆరోగ్యంగా ఉన్న వర్షిత్
### ఎంపీ విపిఆర్‌ను కలిసిన వర్షిత్ కుటుంబ సభ్యులు
### ప్రాణదాత సీఎం చంద్రబాబు కి, విపిఆర్ దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ నిధులు లక్షలాదిమంది ప్రాణాలను కాపాడుతు న్నాయి. లివర్ సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఇందుకూరు పేటకు చెందిన ఈదురు వర్షిత్ అనే బాలుడికి కూటమి ప్రభుత్వం గతేడాది జనవరిలో 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులు అందజేయగా లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ పూర్తయి నేడు సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి వచ్చి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని శుక్రవారం కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వివరాల మేరకు ఇందుకూరుపేట మండలం నరసాపురానికి చెందిన ఈదురు మధు, మీనాక్షి దంపతుల చిన్న కుమారుడు వర్షిత్(9) లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ విషయాన్ని జనసేన నాయకులు గుడి హరి రెడ్డి, స్థానిక నాయకులు వేమిరెడ్డి దంపతులకు, డాక్టర్ అర్జున్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా.. వెంటనే స్పందించిన వారు.. సీఎంఆర్ఎఫ్ లో నమోదు చేయించి 10 లక్షల సీఎంఆర్ఎఫ్ నిధులతో పాటు అర్జున్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపి ఆపరేషన్‌కు అవసరమయ్యే ఇతర నిధులను, వసతులను సమకూర్చారు. ఈ చెక్కును గతేడాది జనవరి 28న ఎంపీ చేతులమీదుగా అందజేయగా.. అనంతరం ఆపరేషన్ పూర్తయి వర్షిత్ ఆరోగ్యంగా తయారయ్యారు. ఈ నేపథ్యంలో తమకు ప్రాణదానం చేసిన సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలియజేస్తూ.. ఇందుకు సంపూర్ణ సహకారం అందించిన వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని వర్షిత్ కుటుంబ సభ్యులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. జీవితాంతం రుణపడి ఉంటామని వారు సంతోషం వ్యక్తం చేశారు.

# పార్టీలో మనస్పర్ధలను సర్దుబాటు చేశాం

### - సమిష్టి కృషితో జిల్లాలో సభ్యత్వ నమోదును విజయంతం చేయ్యాలి
### - ప్రభుత్వ విప్,జనసేన ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ వెల్లడి



**నెల్లూరు, ఫిబ్రవరి 27 ప్రభాత వార్త-విద్య** జిల్లాలో తమ పార్టీలో నాయకులు, కార్యకర్తల మధ్య ఉన్న చిన్న చిన్న మనస్పర్ధలను సర్దుబాటు చేశామని ప్రభుత్వ విప్,జనసేన పార్టీ తాడేపల్లి గూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని స్థానిక మాగుంట లేఅవుట్‌లోని జనసేన పార్టీ నగర కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు వర్గాలు, నాయకుల మధ్య తేడాలు ఇక మీదట లేవని, జిల్లాలోని నాయకులు,కార్యకర్తలు, వీరమహిళలు అందరూ కలిసి క్రియాశీలక సభ్యత్వ నమోదును విజయవంతంచేయ్యాన్నారు. రాజకీయాల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకోవటం చాలా కష్టమని , ఇచ్చిన మాటకోసం నిలబటే అతి కోదిమందినాయకుల్లో తమ పార్టీ అధినేత, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ముందువరుసలో ఉంటారన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆయన శక్తి వంచన లేకుండా పనిచేస్తున్నారన్నారు. పార్టీలో అంతర్గత కలహాలు ఉంటే ఎదుటి వ్యక్తులకు చులకన అవుతారన్నారు. పార్టీలో నాయకులను ఉండే బలాన్ని బట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో అవకాశం కల్పించటం జరుగుతుందన్నారు. తన సొంత నిధులను కూడా పార్టీకోసం, ప్రజల కోసం ఖర్చుచేస్తున్న పార్టీ అధినేతను అందరూ ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. రాష్ట్రాన్ని తన ఐదేళ్ల పాలనలో సర్వనాశనం చేసిన జగన్ కు ప్రజలు తగిన శాస్తి చేశారని, జగన్ చేసిన రాక్షస పాలన వల్లన రాష్ట్రాబి వృద్ధి తిరోగమనంలోకి వెల్లిందన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందని పేర్కొన్నారు. సభ్యత్వ నమోదును బారీగా చేసి రాష్ట్రంలో జిల్లాను ప్రథమస్థానంలో నిలపాలని కోరారు. అనంతరం ఆయనను జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు శాలువాలు కప్పి, పుష్పగుచ్చాలతో ఘనంగా సత్కరించారు. నాయకులు విజయలక్ష్మీ, నాగరత్నం, సుందరరామిరెడ్డి, అజయ్‌బాబు, ఆముదాల సుమంత్, చిత్తూరురాము, ఉదయ్‌కిరణ్, శ్రీకాంత్, కిషోర్, బీమయ్య, నాగూర్ బాషా, ఆనందరావు, రవి, హసీనా, వరలక్ష్మీ, శాండిలియా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎపీఎస్‌పీడీసీఎల్‌లో ఉద్యోగ మేళా

### - ఏపీఎస్‌పీడీసీఎల్ సీఎండీ శివశంకర్ లోతేటి వెల్లడి



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త – వైద్యం** తిరుపతిలోని ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఈ ఏడాది మార్చి 4న ఉద్యోగ మేళాను నిర్వహించనున్నట్లు ఆ సంస్థ చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ శివశంకర్ లోతేటి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్‌లో పొరుగు సేవల కింద ఉద్యోగాల కోసం అభ్యర్ధులు ప్రజా ప్రతినిధులు, అధికారుల ద్వారా ఒత్తిడితీసుకువస్తు న్నారని తెలిపారు. ఏపీఎస్పీడీసీఎల్‌లో ఉద్యోగ నియామకాలకు అవకాశం లేదని స్పష్టంగా తెలియజేనిప్పటికి అభ్యర్ధులు ప్రజాప్రతినిధులతో ఒత్తిడి తెస్తున్నారని వివరించారు. ఈ నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగ నియామకాలకై ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను సంప్రదించామని తెలియజేశారు. ప్రైవేటు సంస్థల ద్వారా ఉద్యోగ నియామక పక్రియను చేపట్టేందుకు ఏపీఎస్ఎస్ డీసీ ముందుకు వచ్చిన నేపథ్యంలో వివిధ ప్రైవేటు సంస్థల ప్రతినిధులు వచ్చే నెల 4వ తేదీన ఏపీఎస్పీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో జరిగే ఉద్యోగ మేళాకు హాజరై అభ్యర్ధులకు ముఖాముఖి నిర్వహించి అభ్యర్ధులను ఉద్యోగాలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. 10వ తరగతి, ఐటీఐ, ఇంటర్మీడియట్, డిగ్రీ/ బీటెక్ పాసైన అభ్యర్ధులు ఈ ముఖా ముఖికి హాజరై ప్రముఖ ప్రైవేటు కంపెనీలైన డిక్సన్ టెక్నాలజీస్, హీరో మెటాకార్ప్, అమరరాజా గ్రూపు, గ్రీన్ టెక్ ఇండస్ట్రీస్, ఎనర్జీ హార్వెస్ట్, అపోలో ఫార్మసీ, టీవీఎస్ సుందరం ఫాస్ట్నర్స్, ఇండో ఎంఐఎం, డైకిన్, జేఎస్‌ఈబ్ల్యూ సిమెంట్స్, రామ్ కో సిమెంట్స్ తదితర సంస్థల్లో ఉద్యోగ అవకాశాలను పొందవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అభ్యర్ధులు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో తెలియజేశారు.

# నేడు ఏఎస్‌పేట మండలంలో మంత్రి ఆనం పర్యటన



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త–విద్య :** నేడు నెల్లూరుజిల్లాలోని ఏఎస్‌పేట మండలం వేల్పులగుంట గ్రామంలో రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా శనివారం ఉదయం ఎన్‌టిఆర్ భరోసా పించన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులతో మాట్లాడనున్నారు. అలాగే 11లక్షలు, 2 లక్షల రూపాయాల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన, 31లక్షల 60వేల నిధులతో ఏర్పాటుచేయనున్న రక్షిత మంచినీటి సరఫరా పథకం శంకుస్థాపనల్లో పాల్గొననున్నారు. అనంతరం స్థానిక ఎస్సీ కాలనీలో తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్టు నిధులతో నిర్మించనున్న వినాయక స్వామి దేవస్థానం నిర్మాణానికి మంత్రి ఆనం భూమి పూజ చేయనున్నారు.

# గంగవరం టీడీపీ కార్యకర్తకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కు పంపిణీ



**కోవూరు ఫిబ్రవరి27ప్రభాతవార్త :** కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త గొర్రెపాటి శ్రీనివాసరెడ్డికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన 3,74,588 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులపై ఏ మాత్రం ఆశించిన మేర స్పందించిన దాఖలాలు లేవన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఆర్ఎఫ్ ద్వారా ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పిస్తున్నారన్నారు. కష్టకాలంలో పేద మధ్యతరగతి లబ్ధిదారులను ఆదుకోవాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోట్లాది రూపాయలను సీఎంఆర్ఎఫ్ కింద అందజేస్తున్నారన్నారు. మానవీయ పాలన అందిస్తూ ప్రజాసేవకు నిజమైన అర్థం చెబుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జొన్నవాడ దేవస్థానం మాజీ ధర్మకర్త, నీటి సంఘం ఉపాధ్యక్షుడు సింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ఉన్నారు.

# గుడిపల్లి కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన

### ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి



**బుచ్చి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెంలోని వాసవీ నగర్ వెనుకవైపున్న ఉన్న గుడిపల్లి కాలువ రీవిట్మెంట్‌వాల్ నిర్మాణానికి, కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి 50 లక్షలు మంజూరు కాగా శుక్రవారం వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు గుడిపల్లి కాలువకు రివిట్‌మెంట్‌వాల్,బ్రిడ్జి నిర్మాణాం చేయిస్తానని ఎన్నికల సమయంలో హామి ఇవ్వడం జరిగిందని ప్రస్తుతం ఈహామీ నెరవేరుతున్నందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు. గత ప్రభుత్వం అస్తవ్యస్తంగా మార్చిన ఆర్థిక వ్యవస్థను సరిదిద్దుకుంటు నిధులు వెసలు బాటును దశల వారీగా పట్టణంలో అభివృద్ధి పనులు చేస్తున్నామన్నారు. ఈబ్రిడ్జి నిర్మాణం వల్ల 11 వ వార్డు ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆమె చెప్పారు. మున్సిపాల్టీని గ్రేడ్ 2 స్థాయికి అప్‌గ్రేడ్ చేయడం ద్వారా మరిన్ని నిధులు మెరుగైన వసతులు సమకూరుతాయని అన్నారు. అసాంఘిక శక్తులను అణిచి వేసే విషయంలో రాగ ద్వేషాలకు అతీతంగా వ్యవహారించాలని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఆదేశించారు. ఈకార్యక్రమంలో చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మీ , వైస్ చైర్మన్లు యరటపల్లి శివకుమార్‌రెడ్డి, పఠాన్ నస్రీన్,పార్లమెంట్ ఉపాధ్యాక్షులు ఎంవి శేషయ్య, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, టిడిపి టౌన్ అద్యక్షులు గుత్తా శ్రీనివాసులు, టంగుటూరు మల్లికార్జునరెడ్డి, టిడిపి సీనియర్‌నాయకులు బత్తల హరికృష్ణా, వింజం రామానాయుడు, మైనార్టీ నాయకురాలు షేక్ షర్వీనా,గుబ్బా సురేష్ అడ్వికేట్ శ్యామ్ సుందర్, కో అప్షన్ మెంబర్ దస్తగిరి, పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

# కొండ బిట్రగుంట లో తిరుమంజనం



**బిట్రగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** బోగోలు మండలం కొండ బిట్రగుంట లోని శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాల కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శ్రీ స్వామి వారి ఉత్సవ విగ్రహాలకు తిరుమంజనం కార్యక్రమం నిర్వహించి నూతన వస్త్రాలను సమర్పించారు. శ్రీవారి అమ్మవారి గర్భగుడలలో శుభ్రపరిచి సంప్రోక్షణ నిర్వహించారు. అనంతరం బ్రహ్మోత్సవాలకు దేవతలను ఆహ్వానించేందుకు ధ్వజారోహణ కార్యక్రమం కూడా నిర్వహించారు. ఆ తరువాత శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుని విష్ణుమూర్తి అవతారంలో శేష వాహనంపై ఊరేగింపు ఉత్సవాన్ని గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, కార్యనిర్వాహణాధికారి అరవ రాధాకృష్ణ పాల్గొన్నారు.

# ఎన్ని అక్రమ కేసులైన ఎదుర్కొంటాం - మాజీ మంత్రి కాకాణి

### - రూరల్ డిఎస్పీ కార్యాలయంలో విచారణకు హాజరు



**నెల్లూరు క్రైం, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** అక్రమ కేసులకు భయపడేది లేదని, ఎన్ని కేసులైనా ఎదుర్కొంటామని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు. నగరంలోని రూరల్ డీఎస్పీ కార్యాలయంలో కోవూరులో మైనర్ బాలిక పై అఘాయిత్యం కేసులో బాలిక వివరాలు బహిర్గతం చేశారని కాకాణి పై నమోదైన కేసులో రూరల్ డిఎస్పి కార్యాలయంలో విచారణకు శుక్రవారం ఆయన హాజరయ్యారు. విచారణ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జిల్లాలో పోలీస్ యంత్రాంగం గాడి తప్పిందని, అధికార పార్టీ నాయకుల ప్రోద్బలంతో వైసీపి నాయకులు, కార్యకర్తల మీద అక్రమ కేసులు నమోదు చేస్తున్నారని ఆరోపించారు. తన మీద ఇప్పటికే అనేక అక్రమ కేసులు నమోదు చేశారు. అక్రమ కేసులకు భయపడను, ఎప్పుడు పిలిచినా విచారణకు సహకరిస్తానని తెలిపారు. మైనర్ బాలిక కుటుంబాన్ని టిడిపి నేతలు పరామర్శించి గంజాయి వల్లే ఈ అఘాయిత్యం జరిగిందని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. పోలీసులు టిడిపి నేతలకు ఎందుకు నోటీసులు ఇచ్చి, విచారణకు పిలవడం లేదని ప్రశ్నించారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లోనే గంజాయిని రూపుమాపుతానన్నాడని, గతంలో హైదరాబాదు లాంటి పెద్ద నగరాలకే పరిమితమైన గంజాయి, కూటమి పాలనలో జిల్లాలకు వ్యాపించి, మారుమూల గ్రామాలకు విస్తరించిందని ఆరోపించారు. ఫోక్సో చట్టంపై అవగాహన ఉన్న మేము ఎక్కడా బాలిక వివరాలు వ్యాఖ్యానించలేదని, మీడియా సమావేశం నిర్వహించలేదని స్పష్టం చేశారు. అధికార పార్టీ శాసన సభ్యురాలు,వక్ఫ్ బోర్డు చైర్మన్ మైనర్ బాలిక ఘటనలో స్వయంగా గంజాయి వల్ల ఈ దారుణం జరిగింది, గంజాయిని అరికడుతాం అని వ్యాఖ్యలు చేశారని గుర్తు చేశారు. నిందితుల పట్ల ఉదాశీనంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని,బాధిత కుటుంబాలు ఆందోళన వ్యక్తం చేయడంతో, వారి ఆందోళనను మీడియా సమావేశంలో వ్యక్తం చేయడం జరిగిందన్నారు. దానితో తనపై అక్రమ కేసు నమోదు చేసి మూడు సార్లు నోటీసులు ఇచ్చారన్నారు. పోలీసుల వాలకం చూస్తుంటే, తాము ఎన్నికల్లో పోటీ చేసినా, పోటీ చేయడానికి లేదు అంటూ, నోటీసులు జారీ చేస్తారేమోనని ఆందోళనగా ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి పాలనలో దౌర్భాగ్యపు పరిస్థితులు కనిపిస్తున్నాయని, ఈ అక్రమ కేసులో తనకు సంబంధం లేని, అనేక ప్రశ్నలు పోలీసులు వేశారని వెల్లడించారు. మైనర్ బాలిక విషయంలో మాట్లాడిన వారందరిపై కేసు నమోదు చేసి, పిలిచి పోలీసులు విచారిస్తారా, శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలీసులు, వైసీపీ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో గంజాయిని అరికట్టి, ప్రజలకు మంచి పాలన అందించాలే తప్ప, వారి అవినీతి, అక్రమాలను ప్రశ్నిస్తున్న వారిపై కక్ష సాధింపులకు పాల్పడడం హేయమన్నారు. జగన్ మోహన్ రెడ్డి ప్రజాధరణ కలిగిన నేత, ప్రజలు తమ ఇంటి బిడ్డగా భావిస్తారని పేర్కొన్నారు. పరిపాలన చేత కాకపోతే జగన్ మోహన్ రెడ్డి పాలనను చూసి నేర్చుకోవాలని హితవు పలికారు. తమ మీద ఇలాంటి అక్రమ కేసులు ఎన్ని బనాయించినా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించడం మానుకునే సమస్యే లేదన్నారు. తాము అధికారంలో ఉన్నా, ప్రతి పక్షంలో ఉన్నా, ప్రజల కోసం పనిచేస్తామని, వారికి అండగా నిలిచి పోరాడుతామని కాకాణి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి, తదితర వైసిపి నేతలు పాల్గొన్నారు.

# రాములోరి సేవలో ఎమ్మెల్యే సోమిరెడ్డి



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వెంకటాచలం మండలం పూడిపర్తిలో శ్రీ సీతారామాంజనేయ స్వామి నూతన విగ్రహాలు, నూతన ధ్వజస్తంభ ప్రతిష్ట మహా కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

# నేడు ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** నెల్లూరు జిల్లా ఎన్‌టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌ల పంపిణీ కార్యక్రమం, మార్చి 1వ తేదిన పంపిణీ చేయవల్సిన పింఛను, ఆదివారం సెలవుదినము సందర్భంగా ఫిబ్రవరి 28వ తేదీన, జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో తెలియజేసారు. ఉదయం 6.30 గంటల నుండి పించన్ల పంపిణి యాప్ అందుబాటులో వుంటుంది అని, జిల్లాలో మొత్తం 2,89,647 రూ. 126,91,21,500 లను ప్రతి పింఛనుదారుని ఇంటివద్దనే పింఛను పంపిణీ చేయబడును అని ఇందుకు గాను 13265 క్లస్టర్‌లలో 6593 మంది సిబ్బందిని సచివాలయ వారీగా విధులు నిర్వహించు విధముగా, అన్నీ ఏర్పాటులను చేయడమైనదని వి. నాగరాజ కుమారి, ప్రాజెక్టు డైరెక్టర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వారు తెలియచేసారు.

# డంపింగ్ యార్డును పరిశీలించిన నూతన మేయర్

### శానిటేషన్ విభాగంలో సమీక్ష



**నెల్లూరు కార్పోరేషన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ నూతన మేయర్ దేవరకొండ సుజాత స్థానిక అల్లిపురం డంపింగ్ యార్డును శుక్రవారం పరిశీలించారు. యార్డులో విధులు నిర్వహిస్తున్న కార్మికుల హాజరు, యార్డుకు వ్యరాథలను తరలించే వాహనాల ట్రిప్పుల సంఖ్య, వివిధ విభాగాల్లో జరుగుతున్న పనుల తీరును అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ఇంటింటి చెత్త సేకరణ సమయంలో తప్పనిసరిగా తడి పొడి చెత్తను విడిగా సేకరించి కలిగినప్పుడే రీసైక్లింగ్ ప్రక్రియ సులభతరం అవుతుందని తెలిపారు. ఈ సమయంలో వాహనాలపై పూర్తిస్థాయిలో పట్టలను కప్పి వ్యర్థాలు రోడ్లపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం మేయర్‌చాంబర్‌లో శానిటేషన్ విభాగంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. నగర వ్యాప్తంగా పారిశుధ్య నిర్వహణ పనులను మరింత మెరుగ్గా నిర్వహించడానికి అవసరమైన ప్రణాళికలను తమ దృషిటకి తీసుకురావాలని తెలిపారు.



ముఖ్యంగా దోమల నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. తమ వైపు నుంచి పూర్తి సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నగరపాలక సంస్థ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ దినేష్, వెటర్నరీ డాక్టర్ మదన్‌మోహన్, మలేరియా విభాగం అధికారి డాక్టర్ జిజియా, శానిటేషన్ సూపర్‌వైర్లు, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్లు పాల్గొన్నారు.

# సింహపురి ఎక్స్ప్రెస్‌వే సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయం

### జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు





**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సింహపురి ఎక్స్ప్రెస్‌వే ప్రైవేటు లిమిటెడ్ సామాజిక బాద్యతగా సేవా కార్యక్రమాలు నిర్వర్తించడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. కావలి ముసునూరు టోల్‌ప్లాజా వద్ద సింహపురి ఎక్స్ప్రెస్‌వే ప్రైవేటు లిమిటెడ్ ఆధ్వర్యంలో 35లక్షల రుపాయల విలువ కలిగిన పలు సామాజిక సేవా కార్యక్రమాలను శుక్రవారం చేట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జాయింట్ కలెక్టర్ పాల్గొని మొక్కలను నాటి రూ.35లక్షల విలువ చేసే పలు మౌలిక వస్తువులను అందజేయడం జరిగింది. బోగోలు మండలంతిప్పవద్ద ఉన్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గురుకుల పాఠశాలకు, మంగమూరు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్న భవాని ఎడ్యుకేషనల్ సొసైటి జలదంకి మండలం, జమ్మలపాలెం ప్రాథమిక పాఠశాలకు బారీ స్థాయిలో మౌలిక వసతులు కల్పించడం జరిగింది. డాక్టర్ బిఆర్.అంబేద్కర్ గురుకుల శాలలో గుంతను పూడ్చుటకు సహకారాన్ని అందిస్తామని తెలియజేసింది. ఏరియా వైద్యశాలకు వాటర్‌పిల్టర్ అందజేశారు. కొద్ది రోజుల క్రితం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించి 300మందికి కంటి అద్దాలను అందజేయడం జరిగిందన్నారు. అనంతరం 3500మంది విద్యార్థులకు అవెర్‌నెస్ కిట్లును పంపిణీ చేయడం జరిగింది. ప్రతి ఏడాది ఇలాంటి సేవా కార్యక్రమాలను చేపట్టడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహపురి ఎక్స్ప్రెస్‌వే ప్రైవేటు లిమిటెడ్ జనరల్ మేనేజర్ కెవి.సతీష్, ఏరియా వైద్యశాల ఆర్‌ఎంఓ డాక్టర్ ప్రమీల, రూరల్ ఎస్సై బాజీబాబు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ నరసమ్మ, జనసేన పార్టీ పట్టణ అద్యక్షులు బొబ్బసాయి విటల్,ప్రాజెక్టు డైరెక్టర్ అనీల్‌కుమార్‌రెడ్డి,ప్రాజెక్టు హెడ్ అమరబాబు,టోల్‌ప్లాజా సిబ్బంది పాల్గొన్నారు.



## ఎఫ్ ఎల్ ఎన్ విధానంతో ఉత్తమ ఫలితాలు



**బిట్రగుంట ఫిబ్రవరి 27 ప్రభుతావార్త** రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఎఫ్ ఎల్ ఎన్ విధానాన్ని ప్రవేశపెట్టిందని దీని ద్వారా విద్యార్థులలో నైపుణ్యాన్ని పెంపొందించి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని బోగోలు మండల విద్యాశాఖ అధికారులు నరసింహారావు, జయమ్మ అన్నారు. శుక్రవారం బోగోలు మండలం పాత బిట్రగుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ వంద రోజుల ప్రణాళిక ఉత్తమ ఫలితాలను అందిస్తున్నదని విద్యార్థులు విద్యాభ్యాసంలో పురోగతి సాధిస్తున్నారని ఈ విధానాన్ని మరింత మంచి ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు పాటుపడాలని వారు పలు సూచనలు సలహాలు అందించారు. అలాగే ఎంపీపీ ఎస్ ఇబ్రహీంపేట పాఠశాలలో జి ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాళిక అమలు తీరును పరిశీలించారు విద్యార్థుల పురోగతి మార్చి 24 లోపు జీఎఫ్ ఎల్ ఎన్ అనౌన్స్ చేసి విధంగా కృషి చెయ్యాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు అందించారు .

## కలెక్టరేట్ ఎదుట విద్యుత్ కాంట్రాక్టు ఉద్యోగుల ధర్నా




**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరిని సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని యునైటెడ్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ సుమన్ అన్నారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల కోసం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సోమవారం నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాలు తరబడి సంస్థనే నమ్ముకుని పనిచేస్తున్న వారితోనే విద్యుత్ సంస్థలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయల ఇన్సూరెన్సు అమలు చేయాలని కోరారు. విద్యుత్తు కాంట్రాక్ట్ కార్మికులకు అన్లిమిటెడ్ వైద్య సౌకర్యాలు కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద రూ. 10 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్ సబ్స్టేషన్ వాచ్మెన్ టు ఫీల్డ్ అసిస్టెంట్ అయిన ఐటిఐ విద్యార్హత ఉన్నవారికి పాత ఆపరేటర్‌తో సమానంగా వేతనం రూ. 27,953 ఇవ్వాలని, డిపార్ట్మెంట్ అన్ని పనులు చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు 2021 నుండి ఇప్పటివరకు పెయిడ్ హాలిడేస్ ఇవ్వాలని కోరారు. 2019 నుండి 2026 ఫిబ్రవరి వరకు పనిచేసిన ప్రతి షిఫ్ట్ ఆపరేటర్కు, వాచ్మెన్లకు రూ.27,953 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆఫీసులో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్, టెక్నికల్ అసిస్టెంట్లకు స్కిల్ టు హైస్కూల్ వేతనాలు ఇవ్వాలని కోరారు. న్యాయమైన సమస్యలు పరిష్కరించకుంటే ఏప్రిల్ 27వ తేదీన విజయవాడ కేంద్రంగా ధర్నా కార్యక్రమం చేపడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుఈఈయు జిల్లా నాయకులు విజయ రామి రెడ్డి, కాంట్రాక్టు కార్మికుల జిల్లా కోశాధికారి నాగరాజు, నెల్లూరు నగర అధ్యక్ష, కార్యదర్సులు సునీల్, ఆరిఫ్, గూడూరు డివిజన్ కార్యదర్శి రాజ మోహన్నాయుడు పేట డివిజన్ అధ్యక్ష, కార్యదర్శి అసిఫ్, సుబ్రమణ్యం, ఆత్మకూరు డివిజన్ కార్యదర్శి శ్రీనివాసులు, రురల్ డివిజన్ నాయకులు సునీల్, కోవూరు డివిజన్ నాయకులు భాస్కర్, జెన్ కో కార్యదర్శి భాస్కర్, జెన్ కో నాయకులు శ్యామ్, భాస్కర్, విజయ్, జిల్లా నాయకులు రామారావు, శరత్ విజయ్, మనోజ్, రసూల్, అలీ, వసంత్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ



**నెల్లూరు, ఫిబ్రవరి27 ప్రభాతవార్తవిద్య :** జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహిచ తలపెట్టిన చలో విజయవాడ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని శుక్రవారం నగరంలోని స్థానిక జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏపిడబ్ల్యుజెఏఫ్ జిల్లా అధ్యక్షులు బాలకృష్ణ మాట్లాడుతు ప్రభుత్వాలు మారుతున్నా జర్నలిస్తుల బ్రతుకులు మారటం లేదన్నారు. ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్ సమస్యలు, మెడికల్, విలేకరుల పై జరుగుతున్న దాడులు తదితర అంశాలను ఈ సమావేశంలో చర్చిస్థామన్నారు. అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలన్నారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలి స్టులు నరసింహులు, కోటేశ్వరరావు, రమణయ్య, బాల, భువనేశ్వర్, హుస్సేన్, మాధవయ్య, చిన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డైట్ లెక్చరర్



**చేజర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా స్థాయి తనీఖీ అధికారి డైట్ లెక్చరర్ అరిగెల విజయ్ కుమార్ శుక్రవారం ఉదయం చేజర్ల మండలంలోని యన్వి కండ్రికలోని జడ్పి ఉన్నత పాఠశాలను తనీఖీ చేశారు. ఒకటి నుండి 5 తరగతులలో నుండి ప్రతి ఒక్క విద్యార్ధి సామార్ధ్యాలను పరీక్షించారు.రాసిన అసెస్మెంట్ బుక్స్,వర్క్బుక్స్ నోట్ బుక్స్, కరక్షన్స్ మరియు ప్రోగ్రస్ రికార్డులను తనీఖీ చేశారు. పాఠశాల పరిసరాలను టాయిలెట్స్ విద్యార్దులకు అందిస్తున్న మధ్యాహ్న బోజనాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఉపాధ్యాయులు,ప్రధానోపాధ్యాయులతో ' సమావేశాన్ని ఏర్పాటు చేసి విద్యార్దుల సామర్ద్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులకు పాఠశాల అభివృద్ధి పై పలు సూచనలు,సలహాలు అంఇంచారు.ఈకార్యక్రమంలో పాల్గోన్న మండల విద్యాశాఖాధికారి డిసి మస్తానయ్య మాట్లాడుతు నూతనంగా అప్గ్రేడ్ అయిన ఉన్నత పాఠశాల కావున వచ్చే విద్యాసంవత్సరం నుండి పదోవరతగతి కూడా వస్తుందన్నందున ఈ సంవత్సరం నుండే తొమ్మిదవ తరగతి విద్యార్దులకు ఎన్ ఏ పరీక్షల తరువాత 10 వరగతి సిలబస్ మొదలు పెట్టాలని పదోవ తరగతిలో మంచి మార్కులు సాధించేలా కృషి చేయాలని సూచించారు.

## చిన్నారులపై అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సోకేసు నమోదు




**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** అభం, శుభం తెలియని చిన్నారులపై ఓ వృద్దుడు అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటన పట్టణంలో కలకలం రేపింది. మిక్చర్ న్యూడల్స్ అమ్ముతూ మాయమాటలు చెప్పి ఇంటికి తీసుకెళ్ళి అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు డిఎస్పి శ్రీధర్ తెలిపారు. శుక్రవారం రెండవ పట్టణ సిఐ గిరిబాబుతో కలసి డిఎస్పి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పట్టణంలోని మున్సిపల్ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న ఇద్దరు చిన్నారులను చుండూరు జ్ఞానానంద ప్రసాద్(57) అనే అతను మిక్చర్, న్యూడుల్స్ ఉచితంగా ఇస్తానని ఆశచూపి ఇంటికి తీసుకొని వెళ్ళడం జరిగిందన్నారు. అక్కడ చిన్నారులపై అసభ్యంగా ప్రవర్తించాడని జరిగిన విషయాన్ని చిన్నారులు వారి తల్లిదండ్రులకు తెలియజేయడంతో వారు వెంటనే రెండో పట్టణ పోలీసులను ఆశ్రయించారు. బాధితుల ఫిర్యాదు మేరకు వెంటనే స్పందించిన పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొన్నారు. అతనిని విచారించి నిందితునిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో టూటౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కోడిపందాలు ఆడుతున్న 9మంది వ్యక్తులు అరెస్టు



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పెద్దరాముడు పాలెం గ్రామంలో కోడిపందాలు ఆడుతున్న 9మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి నుంచి 32,350రుపాయలు, రెండు కోడిపుంజులను రూరల్ పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. రూరల్ సిఐ రాజేశ్వర్‌రావు సమాచారం మేరకు రూరల్ ఎస్ఐ తిరుమలరెడ్డి, సిబ్బందితో కలసి పెద్దరాముడుపాలెం గ్రామంలో శుక్రవారం సాయంత్రం కోడిపందాలు ఆడుతుండగా 9మందిని అదుపులోకి తీసుకొని వారినుంచి 32,350రుపాయలు, రెండు కోడిపుంజులు స్వాధీనంచేసుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఎక్కడైనా గ్రామాల్లో పేకాట, కోడిపందాలు ఆడుతున్నట్లు తెలిసే తమకు సమాచారం ఇవ్వాలని సిఐ తెలిపారు.

## శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశవస్వామికి హస్త పాదకవచాల వితరణ



**మనుబోలు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** మనుబోలు అంబేద్కర్ నగర్‌లో వెలసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత చెన్నకేశంస్వామికి ఏకాదశి సందర్భంగా శుక్రవారం 8000 రూపాయాలు విలువ చేసే హస్త పాద కవచాలను బెంగూళూరుకి చెందిన నాశిన వెంకయ్య స్వామి ఆయన సతీమణి స్వప్న దంపతులు ఆలయానికి వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా స్వామి అమ్మవార్లకు క్షీర పంచామృతాభిషేకంను అర్చకులు సుబ్రహ్మణ్యం కుమార్‌శర్మనిర్వహించారు.ఈ కార్యక్రమంలో కోసూరు మస్తానయ్య గౌడ్ అంజమ్మ దంపతులు పాల్గొన్నారు.

## హెడ్స్‌హైస్కూల్‌లో ఘనంగా సరస్వతి పూజా కార్యక్రమం



**నెల్లూరు,ఫిబ్రవరి27 ప్రభాతవార్త విద్య :** నెల్లూరు రూరల్ మండలం మాదరాజు గూడూరులోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రదానోపాద్యాయురాలు జె.పద్మకుఆమరి ఆధ్వర్యంలో శనివారం సరస్వతి పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అలాగే మానవసేవే మాధవ సేవా టీం సభ్యులు, పంచాక్షరి పులయ్య ఆధ్వర్యంలో 10వ తరగతి చదువుతున్న 27 మంది విద్యార్దులకు పరీక్షా కిట్స్ ను ఉచితంగా పంపిణీచేశారు. అలాగే 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించిన వారికి ప్రధమ బహుతిగా రూ.5000 వేలు, ద్వితీయ బహుమతిగా 3000, తృతీయ బహుమతిగా 2000 ఇవ్వటం జరుగుతుందని ప్రకటించారు. అనతరం ప్రధానోపాధ్యాయురాలుని, అధ్యాపకులను సత్కరించారు. ఏపి హంసజిల్లా అధ్యక్షులు చేజర్ల సుధాకర్‌రావు మాట్లాడుతు కరోనా సమయం నుండి అనేక ఆశ్రమాలు, స్వచ్ఛంద సంస్థలకు , విద్యార్దులకు పులయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఉద్దండి కోటేష్ ,టీం సభ్యులు అరవ పరమిళ, తదితరులు పాల్గొన్నారు.

## ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సహాబ్ మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరం

**– ముఫ్తీ అబ్దుల్ వహాబ్ ఆశయాలను రషీద్, ఇలియాస్ లు చక్కగా ముందుకు తీసుకెళుతున్నారు.**

**– షేక్. అబ్దుల్ అజీజ్, ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్**



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త–వైద్యం :** నెల్లూరు నగరంలోని ఫతేఖాన్ పేట లో గల జామియా నూరుల్ హుదా ముద్రసా లో జరిగిన ఇఫ్తార్ విందు లో ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ, తాను పుట్టి, పెరిగిన ప్రదేశం ఇదేనని తన బాల్యం ఈ మసీదులోనే గడిచిందని గుర్తు చేసుకున్నారు. ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు ముఫ్తీ అబ్దుల్ వహాబ్ సహాబ్ మన మధ్య లేకపోవడం అత్యంత బాధాకరమని అన్నారు. ఆయన లేకుండా ఇక్కడికి రావడం చాలా బాధగా ఉందని ఎప్పుడు వచ్చినా ఆయన ఆశీస్సులు తీసుకొని వెళ్లేవారమని అన్నారు. ముఫ్తీ అబ్దుల్ వహాబ్ ఆశయాలను రషీద్, ఇలియాస్ లు చక్కగా ముందుకు తీసుకెళుతున్నారని, అబ్దుల్ వహాబ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన సహాయ సహకారాలను వక్ఫ్ బోర్డు, ప్రభుత్వం తరఫున అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో మైనుద్దీన్, కరిముల్లా, సమీ హుసేని, సాబీర్ ఖాన్, ఇంతియాజ్, మదీనా వాచ్ ఇంతియాజ్, హయత్ బాబా, పాషా మొహిద్దిన్, మౌలానా అజీజ్, రసూల్, కాలేశా, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ నగర్ సచివాలయం పర్యవేక్షణ



**కొడవలూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలోని గౌతమ్ నగర్ పంచాయతీ కార్యాలయంను ఎంపీడీవో వెంకట సుబ్బారావు తనిఖీలు చేశారు. శనివారం ఎమ్మెల్యే పలు అభివృద్ధి, పెన్షన్లు పంపిణీ కార్యక్రమానికి విచేయడంతో ఆ ప్రాంతంలో జరిగే ఏర్పాట్లను ఎంపీడీవో పర్యవేక్షించారు. సచివాలయం సిబ్బంది పనితీరును వారి నమోదు రికార్డు ప్రక్రియను పరిశీలి ంచారు .ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సునీల్ కుమార్,కె. శ్రీనివాసులు, పంచాయతీ కార్యదర్శి సుజిత, ప్రజా ప్రతినిధులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వ్యాపారస్తులతో సిఐ,ఎస్ఐల సమావేశం



**సంగం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సంగంలో జాతీయ రహదారి వెంబడి వున్న దుకాణాలు యజమానులతో సిఐ శ్రీనివాసులరెడ్డి ,ఎస్ఐ రాజేష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా దుకాణ దారులు తప్పనిసరిగా నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. ప్రతి దుకాణంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆదేశంచారు. బెల్ట్‌షాపులు నిర్వహించినా, కూల్ డ్రికంగ్ షాపుల్లో మద్యం త్రాగించి నా చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణాల ముందు భారీ వాహనాలు నిలపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాపిక్‌కు ఆటంకల కలగకుండా సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## స్పెషల్ పాఠశాలలో ఎంఇఒ తనీఖీలు



**సీతారామపురం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** సీతారామపురంలోని కోట వీధి వద్ద ఉన్న ప్రభుత్వ ప్రాధమిక పాఠశాలను శుక్రవారం ఎంఇఒ మస్తాన్ వలి తనీఖీ చేశారు. జిఎఫ్ఎల్ఎన్ షెడ్యూలలో భాగంగా రెండోవతరగతి పిల్లలతో కలిసి కార్డు చూపించి తెలుగు ఇంగ్లీషు పదాలను నేర్పించారు. స్పెషల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రతి తరగతిలో 80 శాతం పిల్లలు స్కేల్‌లో ఉండే విధంగా ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్ ద్వారా బోధిస్తు జిఎఫ్ఎల్ఎన్ అమలు జరిగే విధానాన్ని ప్రాముఖ్యతను వివరించారు. అన్ని తరగతుల విద్యార్దులు తెలుగు, ఇంగ్లీషు మరియు గణితం సామర్ద్యాలను పరీక్షించారు. అనంతరం ఉపాద్యాయుల సమావేశం నిర్వహించి ప్రభుత్వం మనకు ఇస్తున్నటువంటి చార్ట్సు,స్లాబ్ కార్ట్సు ఉపయోగించి విద్యార్దులను తీర్చిదిద్దాలన్నారు. అదేవిధంగా డొక్కా సీతమ్మ మధ్యహ్న బడిబోజనాన్ని రుచి చూసి పిల్లలకు ఏలా ఉందో అడిగి తెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రామకృష్ణం రాజు, ఉపాధ్యాయులు కలివెల రవి, ముజిబా తదితరులు పాల్గోన్నారు.

## ఉద్యమ రిజిస్ట్రేషన్ పై అవగాహనా సదస్సు



**అనంతసాగరం, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలోని వెలుగు కార్యాలయం లో శుక్రవారం ఉద్యమ రిజిస్ట్రేషన్‌పై అవగాహన రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మండల అభివృద్ధి అధికారి ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్, పాన్‌కార్డు ఉంటే రిజిస్ట్రేషన్ చేయడం జరుగుతుందని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్న చిన్న షాపులు ,దుకాణాలు, సర్వీసు మరియు పారిశ్రామిక యూనిట్లను ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరూ ఉద్యమ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపిడిఒ సూచించారు. ఎపిఎం అమరావతి మాట్లాడుతూ పొదుపు గ్రూపుల ద్వారా ఉపాధి యూనిట్లను స్థాపించిన వారందరూ కూడా ఉద్యమ రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలని కోరారు.ఈసందర్భంగా ఇండస్ట్రీయల్ ప్రమోషన్ ఆఫీసర్స్ శ్రీనిఇవాసరావు, శామ్యూల్ మాట్లాడుతూ చిన్న తరహా యూనిట్స్ ఏర్పాటు చేసుకున్న ప్రతి ఒక్కరు రిజిస్ట్రేషన్ పూర్తిచేసుకున్న తర్వాత మార్జినల్, చిన్న తరహా, మధ్యతరహా యూనిట్లను స్థాపించుకొని సబ్సీడీలతో కూడిన రుణాలను పొందవచ్చున్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ప్రోగ్రాంకింద కూడా రుణ సదుపాయం పొందవచ్చున్నారు. ఉద్యమ రిజిస్ట్రేషన్ కార్డు ఉన్నవారు భవిష్యత్తులో తమ యూనిట్లను విస్తరింపచేసుకునే అవకాశం ఉందని కావునప్రతి ఒక్కరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నారు. ఈసందర్భంగా వారు వివిధ పథకాల ద్వారా అందిస్తున్న రుణ సదుపాయాలు, వివిధ యూనిట్ల గురించి ఔత్సాహికులకు అవగాహన కల్పించారు. అనంతరం 70మందికి రిజిస్ట్రేషన్ చేశారు. ఈకార్యక్రమంలో పొదుపు సంఘాల మహిళలు, సిసిలు, విఒఎలు పాల్గొన్నారు.

## ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమంలో అన్నదానం



**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** గూడూరు పట్టణంలోని ఓం శ్రీ సాయి రాం వృద్ధాశ్రమం నందు కీర్తిశేషులు పేపళ్ల సుబ్బమ్మ 12వ వర్ధంతి సందర్భంగా వారి మనవడు పేపళ్ల అమరయ్య నాయుడు వారి ధర్మపత్ని పావని సంపూర్ణ సహాయ సహకారాలతో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ కంఠి రామ్మోహన్రావు, అమరావతి హాస్పిటల్ డాక్టర్ రమణయ్య నిర్మల , కె.వి హాస్పిటల్ డాక్టర్ త్రివిక్రమ్, డాక్టర్ కీర్తిపాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ అమరయ్య నాయుడు సహకారంతో గతంలో కూడా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించామని వారిని ఆదర్శంగా తీసుకొని అందరూ కూడా ముందుకు వచ్చి పది మందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని ప్రగతి సేవా సంస్థ కోరుకుంటున్నాని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రగతి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## 108 వాహనంలో ప్రసవించిన మహిళ



**అనంతసాగరం,ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** మండలంలోని కమ్మవారిపల్లి ఎస్టీ కాలనీలకి చెందిన వెంకటమ్మ శుక్రవారం ప్రసవ నొప్పులతో ఇబ్బం దిపడుతూ 108లో ఆత్మకూరుకు వెళ్ళే సమయంలో మార్గ మధ్యంలో రేవూరు వద్ద ప్రసవించినట్లు 108 సిబ్బంది తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వెంకటమ్మ ఆడబిడ్డను ప్రసవించిందని తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని వారిని ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ శ్రీహరికుమార్ , పైలట్ నర్సింహారెడ్డి తెలిపారు.

## గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం



**ఉదయగిరి, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరిలోనే శుక్రవారం గృహ నిర్మాణ శాఖ అధికారుల అధ్యక్షతన సచివాలయ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణ శాఖ గురించి ఒకటి రెండు మూడు ఆప్షన్లు, గ్రామీణ్ 21 22 స్కీం ఇళ్ల నిర్మాణాల పురోగతిని పూర్తి చేయాలని హౌసింగ్ డీఈఈ, ఏఈలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ఉగాది లోపల టార్గెట్ సంబంధించి 235లో ఆప్షన్ఒకటి రెండు 101 ఆప్షన్ ఒకటి మూడు నాలుగు ఇళ్ళను త్వరితగతిన పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లకు అలాగే ఎనర్జీఎస్ సిబ్బందికి తెలిపారు. అదే విధంగా ఎన్ఆర్ఈజీఎస్ సంబంధించిన అవసరం ఉన్న వాళ్లకు లోన్లు ఇప్పించి త్వరితగతిన ఇళ్లు పూర్తి చేయాలని తెలిపారు. అదేవిధంగా ఆప్షన్ మూడుకి గవర్నమెంట్ వాన్లు తక్కువ రేటుకు ఇచ్చు ఇనుము సువాలను ఉపయోగించాలని తెలిపారు. ఐహెచ్‌హెచ్ఎల్ 82 ఇళ్లకు మంజూరైన లెట్రిన్ త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీఓ మాట్లాడుతూ హౌసింగ్‌లో సంబంధించిన 90 రోజుల లోపల పూర్తి చేయాలని ఏపీవోకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామ్మోహన్‌రావు, హౌసింగ్ డీఈఈ, పీరా హౌసింగ్ ఏఈ వెంకటేశ్వర్లు, వర్కింగ్ ఇన్‌స్పెక్టర్ హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంలో గిరిజన హక్కులపై అవగాహన సమావేశం



**కొడవలూరు,ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** మండలం గండవరం పంచాయతీ పరిధి నందు గిరిజన కాలనీలో సివిల్ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని తహశీల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి ఆధ్వర్యంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ హైమావతి నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ అన్యాయమైన ప్రవర్తన నుండి రక్షించబడే వ్యక్తుల హక్కులు ఎన్నో రాజ్యాంగంలో ఉన్నాయి. ప్రతి గిరిజన కుటుంబంలో బిడ్డలను చదవనివ్వండి, గృహ నిర్మాణం, ప్రజా వసతి వంటి సామాజిక కార్యక్రమాలలో వివక్ష నుండి అందరిని రక్షించడానికి ప్రభుత్వాలు పౌర హక్కుల చట్టాలని తీసుకురావడం జరిగిందని ఆమె అన్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ బచ్చు రాజకుమారి మాట్లాడుతూ ప్రతి గిరిజన పౌరుడు రాజ్యాంగంలో చట్టాలను వారి హక్కులను తెలుసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నుల పండుగగా చెన్నకేశవస్వామి కళ్యాణ మహోత్సవం



**కలువాయి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని మండలంలోని కుల్లూరులో వెలసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ చెన్నకేశవస్వామి దేవస్దానం నందు కన్నుల పండుగగా నిర్వహించారు. 19వ వార్షికోత్సవ మహోత్సవంలో భాగంగా నెల్లూరు శ్రీ రాజరాజేశ్వరీ అమ్మవారి దేవస్దానం నకు దత్తత అయిన క్రమంలో వారి ఆద్వర్య ంలో కార్యక్రమాలను భక్తిశ్రద్దలతో నిర్వహించారు.ఈకార్యక్రమాలలో భాగంగా ఉదయం స్వామి వారికి పంచామృతాభిషేకం,అగ్ని ప్రతిష్టాపన,శాంతి హోమాలను నిర్వహించారు.అనంతరం కల్యాణ మహోత్సవానికి ఉభయకర్తలు అయిన మాజీ శాసన మండలి సభ్యులు మాదాసు గంగాధరం నళినమ్మ ఇంటి నుండి సాంప్రదాయ బద్దంగా స్వామి వారికి పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సారిని సమర్పించారు.మాదాసు యజ్ఞ పవన్,అపర్ణా దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొని కార్యక్రమాలు నిర్వహించారు. మద్యహ్న ం భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఆలయ సింగిల్ ట్రస్టీ వెలిశెట్టి ప్రభాకర్ గ్రామస్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు.

## చిత్తలూరులో శనగల కొనుగోలు కేంద్ర ప్రారంభం



**చేజర్ల ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** చేజర్ల మండలంలో చిత్తలూరు గ్రామంలో ఉన్న రైతు సేవా కేంద్రంలో శనగలు కేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెఫెడ్ డిఎం పవన్‌కుమార్ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు రైతుల దగ్గర నుండి ప్రభుత్వం నిర్దేశించిన మార్క్‌ఫెడ్ దరకు శనగలు కొనుగోలు చేస్తారని తెలిపారు. శనగలు పండించే రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటిస్తు పంటను కొనుగోలు కేంద్రంలో అమ్ముకోవచ్చునని తెలిపారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వం గిట్టు బాటు ధర కల్పిస్తుందని తెలియజేశారు. పొదలకూరు వ్యవసాయ అసిస్టెంట్ డైరక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ శివనాయక్ మాట్లాడుతు రైతులు సిఎం ఆప్‌లో పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.అలాగే రైతులు తేమశాతం సరిగా చేసుకోవాలని చెప్పారు.శనగలు అమ్మిన ప్రతి రైతు బయోమెట్రిక్ చేసుకోవాలని నాణ్యతా ప్రమాణాలు సరిగా ఉండేటట్టు పంటను చూసుకోవాలని రైతులను కోరారు. ఈకార్యక్రమంలో చేజర్ల సొసైటీ అద్యక్షులు బూదల్ల వీరరాఘవరెడ్డి మండల వ్యవసాయాధికారి హిమబిందు రైతులు పాల్గోన్నారు.

## టెన్నిస్ టోర్నమెంటులో విజేతలుగా నిలిచిన మణిమాస్




**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** శ్రీకాళహస్తిలో ఆల్ ఇండియా సీనియర్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 23నుంచి 27వరకు జరిగిన టోర్నమెంటులో కావలి నుంచి టెన్నిస్ జట్లు పాల్గొన్నారు. 35వ ప్లస్ డబుల్ ఏజ్ గ్రూపులో చవూరి మణికంఠ, సయ్యద్ మాస్‌లు పాలొగని నాలుగు రౌండ్లు గెలిచి విన్నర్స్‌గా నిలిచారు. ఈ టోర్నమెంట్ చరిత్రలో మొదటి విజేతలుగా నిలిచారని తెలిపారు. ఇదే విజయాన్ని గతంలో 55ప్లస్‌లో కావలికి ఆదివేషారెడ్డి, చెంచు రామిరెడ్డిలు అందించారని తెలిపారు. కావలి టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు ఆఫీసర్లు, క్లబ్ కావలి విట్స్, జవహార్ భారతి టెన్నీస్ కోర్టులు తరపున మాస్, మనీలను అభినందించారు. విక్రమసింహపురి యూనివర్శిటి కళాశాల ప్రిన్సిపాల్ ప్రొపెసర్ సిహెచ్.శ్రీనివాసరావు మణికంఠకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## నేడు ఎమ్మెల్యే రాక



**కొడవలూరు,ఫిబ్రవరి 27 ప్రభాతవార్త:** మండలంలోని గౌతమ్ నగర్ పంచాయతీ నందు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ, విలేజ్ హెల్త్ సెంటర్ శంకుస్థాపన, పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు గార్బేజి రిక్షాల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి రానున్నట్లు మండల టిడిపి అధ్యక్షులు నాపా వెంకటేశ్వర్ల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు.

## సంఘమేశ్వరస్వామి హుండి లెక్కింపు

**కోట,ఫిబ్రవరి27 ప్రభాతవార్త :** కోట మండలం గూడలిలోని సంఘమేశ్వరస్వామి ఆలయంలో గత 10 నెలల నుంచి ఇటివల మహాశివరాత్రి ఉత్సవాల వరకు హుండిలో భక్తులు వేసిన నగదును శుక్రవారం ఆలయ ఈఓ కె.వి. ప్రసాద్ లెక్కింపు చేశారు. రూ1.79,987లు వచ్చినట్లు ఆలయ ఇఒ ప్రసాద్ తెలిపారు. ఈ హుండి లెక్కింపు కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటకృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల ఛలో విజయవాడకు సిద్ధం



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త:** ఆశా వర్కర్ల డిమాండ్ల సాధన కోసం మార్చి 5న నిర్వహించనున్న ఛలో విజయవాడ రాష్ట్ర మహాధర్నాను జయప్రదం చేయాలని ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు అనుబంధం) పిలుపునిచ్చింది. ఈ మేరకు యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్. మధు సూదనమ్మ కోదూరు పీహెచ్సీ వద్ద వైద్యాధికారికి వినతి పత్రం అందజేసి కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఆశా కమ్యూనిటీ హెల్త్ వర్కర్లకు కనీస వేతనం రూ.26,000 చెల్లించడం, శాశ్వతీకరణ, అన్ని రకాల సెలవులు, పనిభారం తగ్గింపు, ఖాళీ పోస్టుల భర్తీ, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్య పెంపు, ఏఎన్ఎం, జీఎన్ఎమ్ శిక్షణ పొందిన వారికి శాశ్వత నియామకాలలో ప్రాధాన్యత కల్పించడం వంటి డిమాండ్లతో జిల్లావ్యాప్తంగా ఆశా వర్కర్లు పెద్దఎత్తున రాష్ట్ర ధర్నాకు తరలిరావాలని కోరారు. ఇరవై ఏళ్లుగా పేదలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ కనీస వేతనాలు, చట్టబద్ధ హక్కులు అమలు కావడం లేదని, సెలవుల సమస్యలు, అదనపు పనిభారం, రవాణా ఖర్చులు, మొబైల్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పేర్కొన్నారు. ప్రజా ఆరోగ్యానికి భరోసా కల్పించాలంటే జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించాలని ఆమె డిమాండ్ చేశారు.

## విఎస్సార్‌లో ఫుడ్ ఫెస్టివల్



**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** సాంప్రదాయ వంటకాలను తెలియజేస్తూ ప్రతి సంవత్సరం విఎస్ఆర్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం అభినంద నీయమని గూడూరు రోటరీ క్లబ్ సెక్రటరీ మల్లు విజయ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. గూడూరు పట్టణంలోని విఎస్సార్ పాఠశాలలో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పలు రకాల వంటకాలను చేసి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రోటరీ క్లబ్ సెక్రటరీ మల్లు విజయ్ కుమార్ రెడ్డి వంటకాలను పరిశీలించి విద్యార్థినీ విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయసు నుంచే జంక్ ఫుడ్ వాటికి అలవాటు పడుతున్నారని దీనివల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని సాంప్రదాయ వంటకాలను చిన్నతనం నుండి తెలియజేస్తూ ఇటువంటి కార్యక్రమం విఎస్ఆర్ పాఠశాల నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణం రాజు, అన్నపూర్ణ, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్రలో చెత్త సేకరణ సైకిళ్ల పంపిణీ



**తోటపల్లి గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మండల ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కింద చెత్త సేకరణ సైకిళ్లను, చెత్త బుట్టలను గ్రామ పంచాయతీలకు పంపిణీ చేశారు. గ్రామాల్లో పరిశుభ్రతను మెరుగుపరచడం, ఇంటింటా చెత్త సేకరణను సులభతరం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో లక్ష్మి నరసయ్య మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ చెత్త సేకరణ సైకిళ్లను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. ప్రతి ఇంటి వారు తడి చెత్త, పొడి చెత్తలను విడివిడిగా వేయాలని, అలా చేస్తే చెత్త నిర్వహణ సులబమవుతుందని చెప్పారు. గ్రామాలు స్వచ్ఛంగా ఉండాలంటే ప్రజల సహకారం తప్పనిసరిగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. తెలుగు దేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మన్యం జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన స్వచ్ఛత కార్యక్రమాలను గ్రామస్థులు విజయవంతం చేయాలని కోరారు. గ్రామ పంచాయతీ సిబ్బంది చెత్త సేకరణలో బాధ్యతగా వ్యవహరించి, నిరంతరం పర్యవేక్షణ చేయాలని సూచించారు. కార్యక్రమంలో చింతోపు పంచాయతీ కార్యదర్శి మంజులా, గ్రీన్ అంబాసిడర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులు స్పష్టంచేశారు. ఈ సైకిళ్ల పంపిణీతో గ్రామాల్లో చెత్త సేకరణ వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## 6వ వార్డులో సిమెంట్ నిర్మాణానికి శంఖుస్థాపన



**ఆత్మకూరు , ఫిబ్రవరి 27,ప్రభాతవార్త:** ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో ప్రియదర్శిని నగర్ ప్రాంతంలో శుక్రవారం ఆత్మకూరు మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ, టిడిపి పట్టణ అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మున్సిపల్ కమీషనర్ గంగా ప్రసాద్‌ల ఆధ్వర్యంలో నూతన సిమెంట్ రోడ్డుకు శంఖు స్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర దేవాదాయ శాఖామంత్రి ఆనం రామ నారాయ ణరెడ్డి ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలతోపాటు ఆత్మకూరు పట్టణంలో అన్ని వార్డు ల్లో సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు 5కోట్లు, డ్రైనేజీల కొరకు 2కోట్లు మొత్తం 7కోట్లు రూపా యల తో ప్రజలకు మెరుగైన రోడ్లు , కాలువల నిర్మాణానికి ప్రభుత్వం ఏర్పాటైన అతి కొద్ది కాలంలోనే ఆత్మకూరు పట్టణ సుందరీకరణలో భాగంగా నిధులు మంజూరు చేయించారన్నారు. ఈకార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంటిపన్ను వసూళ్లు వేగవతం చేయండి



కోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త : కోట మండలంలోని స్వర్ణ పంచాయతీలోని ఇంటి పన్నును వేగవంతం చేయాలని డిడిఒ వాణిరెడ్డి కోరారు. శుక్రవారం స్థానిక కోట పంచాయతీ కార్యాలయాలంలో ఆమె పంచాయతీ కార్యదర్శిలతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 గ్రామ పంచాయతీల నందు 100 శాతం ఇంటి పన్నునను వసూళ్ల చేశారని చెప్పారు.కోట గ్రామ పంచాయతీ నందు రూ34.25లక్షలగాను ఇప్పటికి రూ13.5లక్షల మాత్రమే వసూళ్ల చేశారని చెప్పారు. ఇంకాను రూ 20.75లక్షలు వసూళ్ల చేయాల్సి ఉందన్నారు. మార్చి నెలాఖారి నాటికి పూర్తిగా వసూళ్ల చేయాలని ఆమె కోరారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపిడివో దిలీప్‌కుమార్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్,తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తల సంక్షేమం కోసం కృషి చేసేది జనసేన పార్టీయే



**కోవూరు ఫిబ్రవరి27ప్రభాతవార్త :** రాష్ట్రంలో కార్యకర్తలకు వారి సంక్షేమానికి ఎంతో మేలు కూర్చేలా ఆలోచించే పార్టీ ఏదైనా ఉంటే అది జనసేన పార్టీయే అని జనసేన ప్రభుత్వ విప్, తాడేపల్లి ఎమ్మెల్యే పి. శ్రీనివాసులు కొనియాడారు. జనసేన రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు కోవూరు జనసేన పార్టీ కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గ కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోవూరులో 3 వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేయడం సంతోషంగా ఉందన్నారు. ఇందుకు కృషి చేసిన కేర్ టేకర్ సీహెచ్ శ్రీనివాసులురెడ్డిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. తన సొంత డబ్బును ప్రజల కోసం ఖర్చు పెట్టిన ఏకైక వ్యక్తి ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ అన్నారు. సామాన్య ప్రజలు కూడా జనసేన పార్టీని కోరుకుంటున్నారని, ఈ పార్టీలో ఉండడం జనసేన ఎమ్మెల్యేగా గెలవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. పవన్‌కళ్యాణ్ ఆశయాలను, విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా ప్రతి జన సైనికుడు కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయం రాష్ట్రం బాగు పడాలని, రాష్ట్ర ప్రజల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ఒక్కొక్కటిగా రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారన్నారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువా, పుష్పగుచ్ఛంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు అల్తాఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ముల్లా మున్వర్‌బాషా, బుచ్చి మండల అధ్యక్షుడు మాధవ్, జనసైనికులు ఎం. పవన్‌కుమార్, మహేష్, రఘు, దిలీప్, తన్మయ్, సాయి, వినయ్, లోకేష్, తదితరులు ఉన్నారు.

## మండల వైసీపీ కమిటీ ఏర్పాటు

**బిట్రగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** బోగోలు మండలంలో వైసీపీ అధిష్టానం 20 మందితో వివిధ విభాగాలకు బాద్యులు తో పాటు 29 మంది తో మండల పార్టీ కార్యవర్గాన్ని ఏర్పాటు చేసినట్లు మండల వైసీపీ కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు యాదవ్ తెలిపారు. కార్యవర్గం లోను, వివిధ విభాగలకి బాద్యులను నియమించడం లో పార్టీ కి విధేయులు గా పనిచేసేవారికి గుర్తింపు ఇవ్వడం జరిగింది అని తెలిపారు. ఈ ఎంపిక పార్టీ లో నూతన ఉత్సాహం ను నింపుతుందని పేర్కొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట అంగన్వాడీలు ధర్నా - అంగన్వాడీల మహాధర్నాలు జయప్రదం చేయండి



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** మార్చి 2న విజయవాడలో నిర్వహించే మహాధర్నా జయప్రదం చేయాలని ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ శుక్రవారం కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు ఎల్ వి శేషమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలకు పెంచాలని గ్రాట్యు వీటి అమలుకు గైడ్లెన్స్ రూపొందించాలన్నారు. మే నెల అంతా వేసవి సెలవుల జీవో మంజూరు చేయా లన్నారు. ఈనెల 23 నుంచి 27 వరకు వర్కర్లు హెల్పర్లు అంగన్వాడీ ప్రాజెక్ట్ ఆఫీసుల వద్ద పిడి ఆఫీస్ వద్ద రిలే దీక్షలు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించినందున తదనం గుణంగా కార్యక్రమాలను నిర్వహి స్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు రెహనా బేగం ప్రధాన కార్యదర్శి వై సుజాత, జిల్లాలోని అన్ని ప్రాజెక్టుల అంగన్వాడీ కార్యకర్తలు, హెల్పర్లు తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ నిరోధానికి ఉచితంగా టీకా డాక్టర్ నాగరాజు

**కోట, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** క్యాన్సర్ బారిన పడుతున్న ప్రజల సంఖ్య రోజు రోజుకు పెరుగుతుంది. దీనికి ప్రధాన కారణం మారిన జీవనవైలీకి తోడు ఆహారపు అలవాట్లు అన వైద్య రంగ నిపుణులు చెబుతున్నారు. దీన్ని ఆరికట్టడానికి కేంద్రం ప్రత్యేక టీకా కార్యక్రమానికి ఈ నెల 28న లాంచనంగా ప్రారం భిచేందుకు చర్యలు చేపడతున్నట్లు కోట మండల చిట్టేడు ఆరోగ్య ఉపకేంద్ర వైద్యా ధికారి ,డాక్టర్. నాగరాజు చెప్పారు. ఆయన శుక్రవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రాష్ట్రంలో ఈ టికా కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని ఆయన చెప్పారు. ఇప్పటికే సర్వే కూడా పూర్తి అయిందన్నారు. క్యాన్సర్ ను సకాలంలో గుర్తించకపోవడంతో మరణాలు అధికంగా సంభవిస్తున్నాయన్నారు. దీనికి తోడు పేదలు స్రీన్కింగ్ టెస్టులు చేయించుకోవాలంటే వ్యవప్ర యాసలే. ఇటీవల ప్రభుత్వం తరుచూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి స్క్రీనింగ్ టెస్టులను చేయిం చిందన్నారు. తద్వారా మహిళల్లో అధికంగా రోమ్ము సర్వైకల్ క్యాన్సర్ కేసులు గుర్తించడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్రప్రభుత్వం 14 సంవత్సరాల వయసు బాలికలకు టీకా వేయాలని నిర్ణ యం తీసుకొందన్నారు. ఈ మేరకు వైద్య ఆరోగ్య సిబ్బందికి నిపుణుల ద్వారా ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారని ఆయన చెప్పారు.

## మరమ్మత్తులు చేశారు.. గుంతపూడ్చడం మరిచారు



**వింజమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వింజమూరు పంచాయతీ పరిధిలోని బీసీ కాలనీ చౌడేశ్వరి ఆలయ సమీపంలో మంచినీటి సరఫరా వాల్వు పగిలిపోగా పంచాయతీ అధికారులు మరమ్మత్తులు చేపట్టారు. కానీ ఆ గుంటను పూడ్చడం మరిచిపోయారు. దాని వల్ల కాలనీ వాసులకు ప్రయాణికులకు వాహనదారులకు తీవ్ర ఇబ్బందికరంగా తయారైంది. పొరపాటున ఆ గుంటలో పడినట్లయితే ప్రమాదం జరిగే అవకాశం ఉందని, రాత్రి సమయంలో వెళ్లే ప్రయాణికులు గాని, వాహనదారులు గాని పొరపాటున అందులో పడే అవకాశం ఉన్నందున సంబంధిత అధికారులు స్పందించి వెంటనే గుంటను పూడ్చివేయాల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** శ్రీసాయి చారిటబుల్ ట్రస్ట్ అధ్యఓఉలు పి.మాదవిఆధ్వర్యంలో డివిజన్ సహాయ బిసి సంక్షేమ అధికారి వి.అరుణమ్మ అధ్యక్షతన శుక్రవారం ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్‌లో 45మంది, బాలుర హాస్టల్‌లో 25మంది విద్యార్థులకు పదవ తరగతి పరీక్షలకు సంబందించిన సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రిటైర్డు లెక్చరర్ ప్రసాద్‌రావు, రిటైర్డు హెచ్ఎం అజిత్‌బాబ, వసతిగృహ సంక్షేమాదికారి బాషాలు మాట్లాడుతూ పరీక్షల్లోవిద్యార్థులకు తగు సూచనలు,జాగ్రత్తలపై వివరించారు. వీరందరి ఇష్టపడి, కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని సూచించారు. బాగా చదివి ఉత్తీర్ణత శాతాన్ని బాగా పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమాధికారులు చలపతిరావు, నాగేశ్వరి, హాస్టల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రయాణీకులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించాలన్నదే ధ్యేయం



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నెల్లూరు జోన్ పరిధిలోని అన్ని బస్టాండుల్లో నీటిని శుద్ధి చేసి ప్లాంటు (ఆర్ఓ ప్లాంట్) ఏర్పాటు చేసి ప్రయాణీకులకు స్వచ్ఛమైన నీటిని అందిం చాలన్నదే ద్యేయమని ఏపిఎస్ ఆర్టీసి, నెల్లూరు జోన్ ఛైర్మెన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. కావలి రోటరీక్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం బస్టాండు ప్రాంగణంలో ఆర్ఓ ప్లాంటుకు భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా సురేష్‌రెడ్డి మాట్లాడుతూ డిపో ప్రాంగణం కొన్ని కారణాల వల్ల బస్టాండు చుట్టూ ప్రహరీ లేనందున కొంత కలుషిత వాతావరణం ఉన్న మాట వాస్తవం అని తెలిపారు. డిపో ప్రాంగణంను ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు ప్రముఖ హార్డ్‌వేర్ వ్యాపారవేత్త చలువాది వెంకటేశ్వర్లు సహకారంతో గార్డెన్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. రోటరీక్లబ్ అధ్యక్షులు ఏ.రమేష్‌రెడ్డి సుమారు 5లక్షల వ్యయంతో ఈ ప్లాంటు ఏర్పాటు చేస్తామని తెలిపారు. భూమిపూజ కార్యక్రమంలో రోటరీ ఇంటర్‌నేషనల్ 3160 గవర్నర్ ఎలక్ట్ డాక్టర్ కె.మాదవరెడ్డిసంఘం అధ్యక్షులు వింతా క్రిష్ణారెడ్డి,ఉపాధ్యక్షులు సురేమదన్‌మోమన్‌రెడ్డి, వ్యాపార వేత్త చలువాది వెంకటేశ్వర్లు, ఆర్టీసి సివిల్ ఇంజనీరింగ్ విభాగం డిఇయస్‌కె ఫయాజ్, ఏఈ రమణయ్య, డిపో మేనేజర్ ఆదినారాయణ, అసిస్టెంట్ మేనేజర్ కల్పన, ఏడిసి డి.రవిప్రకాష్. తదితరులు పాల్గొన్నారు.

## పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తోడ్పడాలి



**కోవూరు ఫిబ్రవరి27ప్రభాతవార్త :** ప్రజలు పంచా యతీకి చెల్లించాల్సిన ఇంటి పన్నులు, కుళాయి పన్నులు చెల్లించి పంచాయతీ అభివృద్ధికి తమ వంతుగా తోడ్పడాలని ఇన్‌చార్జి ఎంపీడీవో శ్రీనివా సరావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆయన కోవూరు మండలం పెద్దపడుగుపాడు పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి సలీమ్, మాజీ ఉప సర్పంచ్ ఆదెయ్య, టీడీపీ సీనియర్ నాయకులు రమేష్ యాదవ్‌తో కలిసి పలు వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పన్నులు చెల్లించే విషయంలో ఆలస్యం చేయకుండా సకాలంలో చెల్లించాలన్నారు. ఇందుకు ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు కూడా సహకరించి ప్రజల్లో దీనిపై మరింత అవగాహన కల్పించాలన్నారు.

## ఎంఈఓచే100 రోజుల ప్రణాళిక తనిఖీ



**బిట్రగుంట ఫిబ్రవరి27ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాథరావుపేట జిల్లాపరిషత్ బాలుర, బాలికల ఉన్నతపాఠశాలలో 10 వ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు నిర్వహిస్తున్న 100 రోజుల ప్రణాళిక ను శుక్రవారం ఎంఈఓ 2 నరసింగరావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల బోధన, అభ్యసన విధానాలును పరిశీలించి ఉత్తమ ఫలితాలు రాబట్టాలని సూచించారు.

## విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు సరికొత్త బాట



**వింజమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త :** వింజమూరు మండలంలోని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఒకటవ తరగతి నుండి 8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులు సర్వతో ముఖాభివృద్ధిని కాంక్షిస్తూ చదువుతో పాటు క్రీడలు, కళలలో విద్యార్థుల ప్రతిభను వెలికి తీసేందుకు మార్చి 1 నుండి విద్యా క్రీడ, సాంస్కృతిక మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ వనిపెంట హైమావతి పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ఎంపీపీ ఛాంబర్‌లో ఎంపీడీవో శ్రీనివాసులురెడ్డి, ఎంఈఓ మధుసూదన్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులకు పాఠ్యపుస్తకాలలోని పాఠాలతోనే వారి జీవితాన్ని పరిమితం కాకుండా వారిలో దాగి ఉన్న సృజనాత్మకతను శారీరక దృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ సాంస్కృతిక కార్యక్రమ మహోత్సవ వేడుకలకు శ్రీకారం చుట్టా మని తెలిపారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆశీస్సులతో ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ దిశానిర్దేశంతో నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంతో వింజమూరు బాలుర ఉన్నత పాఠశాలలో ఒకటవ తేదీ నుండి ఈ మహోత్సవం నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల పరిపూర్ణ వికాసం కొరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ర్యాంకుల కోసమే కాకుండా విద్యార్థినీ, విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దేందుకు క్రీడలు ఉపయోగపడతాయన్నారు. విద్యార్థుల మనోవికాసానికి ఆత్మస్థైర్యానికి తోడ్పడుతుందని తెలిపారు. వింజమూరు మండల పరిషత్ అధికారులు, మండల ప్రజా ప్రతినిధులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యా సంస్కరణలో భాగంగా క్షేత్ర స్థాయిలో విద్యార్థులకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయో గపడతాయని అన్నారు. పిల్లల మనసు ఉల్లాసంగా ఉంటేనే వారు చదువులో రాణించగలరని ఈ ఉత్సవం వారికి ఒక తీపి జ్ఞాపకంగా నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, విద్యావంతులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హాజరై జయప్రదం చేయా ల్సిందిగా కోరారు.

## కొండ బిట్రగుంటలో భక్తులకు అన్నదానం ప్రారంభించి నరావి విజయ్ కుటుంబం సభ్యులు



**బిట్రగుంట ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం కొండ బిట్రగుంటలో శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్న వేళ, కొండ బిట్రగుంట గ్రామస్తులు,స్వామివారి భక్తుడు రావి విజయ్ కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం గత ఎనిమిది సంవత్సరాలుగా బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారి సన్నిధికి విచ్చేసే వేలాది మంది భక్తులకు నిస్వార్థంగా అన్నదానం నిర్వహిస్తూ వస్తున్న రావి విజయ్ కుటుంబం ఈ ఏడాది కూడా అదే భక్తి భావంతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. శుక్రవారం స్వామివారి సన్నిధిలో ఆలయ అధికారి అరవ రాధాకృష్ణ, గుంటుపల్లి రాజకుమార్ చౌదరి, కోటారెడ్డి మరియు రావి విజయ్ కుటుంబ సభ్యులు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు... ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రావి విజయ్ మాట్లాడుతూ, ఈరోజు నుంచి మార్చి 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాల కాలమంతా భక్తులకు ప్రతిరోజూ అన్నప్రసాదం వితరణ నిర్వహిస్తామని తెలిపారు. స్వామివారి కృపతో ఈ సేవ కొనసాగుతుందని, భక్తులకు సేవ చేయడం తమ కుటుంబానికి దక్కిన అదృష్టమని భావిస్తున్నామని చెప్పారు. అలాగే ఈ సేవా కార్యక్రమానికి సహకారం అందిస్తున్న కావలి ఎమ్మెల్యే డి వి కృష్ణారెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల ఆకలి తీర్చడం అనేది స్వామివారికి చేసే మహాసేవగా భావిస్తూ అన్నదానం కొనసాగిస్తున్నట్లు పేర్కొన్నారు."అన్నదానం మహాదానం" అనే వాక్యానికి అర్థం చాటుతూ కొండ బిట్రగుంటలో భక్తి, సేవా భావం కలిసిన ఈ కార్యక్రమం భక్తుల హృదయాలను స్పృశిస్తోంది. బ్రహ్మోత్సవాల వేళ స్వామి నామస్మరణల మధ్య జరుగుతున్న ఈ అన్నదాన సేవ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

## టైలర్స్‌డేను విజయవంతం చేయాలి



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** పట్టణంలో నేడు నిర్వహించనున్న 33వ అంతర్జాతీయ దర్జీల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమాలను జయప్రదం చేయాలని టైలర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కోరారు. శుక్రవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చసిన విలేకర్ల సమావేశంలో అసోసియేట్ అధ్యక్షులు ఎస్.రమేష్, కోశాధికారి వేణు, ఉపాధ్యక్షులు మాలాద్రి మాట్లాడుతూ నేడు ఉదయం ఆర్టీసి బస్టాండు సెటర్ నుంచి ఏవీఎస్ కళ్యాణ మండపం వరకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం కళ్యాణ మండపంలో సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభకు ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అలహరి సుధాకర్ తదితరులు హజరు కానున్నట్లు పేర్కొన్నారు. కావున దర్జీలు భారీగా తరలివచ్చి ఈ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పి.పెంచలయ్య సలహాదారులు షేక్ రఫి, రెహమాన్, శ్రీహరి, అల్తాఫ్, రసూల్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కార్మికుల వయో పరిమితి 62ఏళ్ళకు పెంచాలి



**కావలి, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** కావలి మున్సిపాలిటిలో కార్మికులకు వయో పరిమితిని 62ఏళ్లకు పెంచిజీఓను విడుదల చేయాలని స్థానిక నేతాజి మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఏసు డిమాడ్ చేశారు. కార్మిక సమస్యలు పరిష్క రించాలని మున్సిపల్ కమిషనర్ జి.శ్రావన్‌కుమార్‌కు శుక్రవారం యూనియన్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. టిఉసిసి పట్టణ అధ్యక్షులు ఏసు ప్రధాన కార్యదర్శి టి.రామచంద్రయ్యలు మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ కార్మికులను తొలిగించిన వారిని విధుల్లోకి తీసుకోవాలని ఆప్కాస్‌లో పేర్లు ఎక్కించాలని, నెలలు తరబడి చేస్తున్న వారిని డైలీ లేబర్ కింద తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్మికులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు అన్ని వర్తింపు చేయాలని,పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్మికులందరికి రాష్ట్రమంతలా ఒకే విదానాన్ని కావలి మున్సిపాలిటిలో కూడా అవలం భించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేవతి, శెట్టిపల్లి ఆదిలక్ష్మి, అమ్మ, హైమావతి, కిషోర్, ఎలమందలయ్య, శివ కోటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి జనసేన సభ్యత్వ నమోదులో ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు



**జలదంకి, ఫిబ్రవరి27,ప్రభాతవార్త:** నాయకులు,కార్యకర్తలు కలసికట్టుగా పనిచేసి జనసేనను పటిష్ట పరచడంతోపాటు పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఆపార్టీ నెల్లూరు పార్లమెంటు సమన్వయకర్త,తాడేపల్లి శాసనసభ్యుడు బోలిశెట్టి శ్రీనివాసులు పిలుపునిచ్చారు.జలదంకి మండలంలో శుక్రవారం ఉద్యమి కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.జనసేన ఉదయగిరి నియోజకవర్గ నేత నిమ్మలపిల్లి రామచైతన్య,ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు అట్టహాసంగా ప్రారంభ మైంది. మండల నలుమూలలనుంచి భారీ సంఖ్యలో విచ్చేసిన నాయకులు,కార్యకర్తలు చేసిన నినాదాలు ఆప్రాంతంలో మారుమ్రోగాయి.ఎమ్మెల్యే బొలిశెట్టికిఘనస్వాగతం పలికి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగ బొలిశెట్టి మాట్లా దుతూ పార్టీ అధినేత కొణెదల పవన్‌కళ్యాణ్ ఎంతో ముందచూపుతో బీమా కార్యక్రమానికి శ్రీకారం చుట్టార న్నారు.జనసైనికుల కుటుంబాల సంక్షేమం కోసం ఆధినేత సభ్యత్వ నమోదు చేపట్టారన్నారు .మండలంలో కార్యకర్తలురెట్టించిన ఉత్సాహంతో దీనిని నమోదు చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జనసేన నియో జకవర్గ ఇన్‌చార్జ్ కొట్టే వెంకటేశ్వర్లు,మండలపార్టీ అధ్యక్షుడు తోటమురళి,జలదంకి సొసైటి ఛైర్మన్ కరి యావుల అప్పలనాయుడు,టిడిపి సీనియర్ నేత వంటేరు జయచంద్రారెడ్డి,సొసైటీ డైరెక్టర్ జాని భాష, తదితరులు పాల్గొన్నారు.

## ఉన్నది కొద్ది రోజులే సద్వినియోగం చేసుకోవాలి



**కోవూరు ఫిబ్రవరి27ప్రభాతవార్త :** పదవ తరగతి పరీక్షలకు ఉన్నది కొద్ది సమయమే అని దీనిని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి-2 వై. చెంచులక్ష్మమ్మ అన్నారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం ఆమె పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరీక్షలకు కేవలం రెండు వారాలు మాత్రమే ఉందని దీనిని విద్యార్థులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని మంచి ఫలితాలు సాధించాలన్నారు. సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు పయనించాలంటే చదువే ప్రధాన ఆయుధమని, దీనిని దృష్టిలో పెట్టుకుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉన్నారు.

## వైభవంగా శ్రీవేణుగోపాలస్వామి వారి హంసవాహనోత్సవం



**బుచ్చి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మం డలంలోని పంచేడు గ్రామంలో శ్రీరుక్మిణి సమేత వేణుగోపాలస్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా హంసవాహనోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. శ్రీరుక్మిణి సత్యభామా సమేతుడైన శ్రీ వేణుగోపాలస్వామి వారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమానికి ఉభయకర్తలుగా కొంజేటి సుబ్బారెడ్డి, మనవళ్ళు వవహారించారు. కార్యక్రమాలను ఆలయధర్మకర్త పెనాక ప్రభాకర్‌రెడ్డి పర్యవేక్షిం చారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

## అర్హులకు మూడు చక్రాల వాహనాలు ఉచితంగా మంజూరు

### - సదరన్ ధ్రువీకరణ పత్రాలను పరిశీలించిన డిఆర్‌ఓ ఎన్ విజయ్ కుమార్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ విభిన్న ప్రతిభావంతులు మరియు వయో వృద్ధుల సహాయసంస్థ మూడు చక్రాల మోటారు స్కూటీలను ఉచితంగా మంజూరు చేయుటకు అర్హులను ఎంపిక చేయుటలో భాగముగా దరఖాస్తు చేసుకున్న విభిన్న ప్రతిభా వం తులకు శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలోని శంకరన్ హాల్‌లో, 86 మంది దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూలను జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి, ఎన్ విజయకుమార్ దరఖాస్తు చేసు కున్న వారికి ఇంటర్వ్యూ చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ, డిసిహెచ్‌యస్, ట్రాన్స్ పోర్ట్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్, సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ద్వారా ఈ ఇంటర్వ్యూలను నిర్వహించడం జరిగిందని సంస్థ జిల్లా మేనేజర్ ఏ.మహమ్మద్ అయూబ్ ఓ ప్రకటనలో తెలియజేశారు.

## బ్లడ్ గ్రూపింగ్ వలన అనేక ఉపయోగాలు





**కోవూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ చేయడం వలన అనేక ఉపయోగాలు ఉన్నాయని రెడ్‌క్రాస్ మోటివేటర్ సాయి రామ్ తెలిపారు. కోవూరులోని పీఆర్ఎన్ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో శుక్రవారం రెడ్‌క్రాస్ సహకారంతో పాఠశాలలోని 9వతరగతి విద్యార్థులకు బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ సూచనల మేరకు అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులందరికీ రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. బ్లడ్ గ్రూపింగ్ చేసుకుంటే వారిది ఏ గ్రూపు భవిష్యత్తులో రక్తదానం చేయాలనిపిస్తే ఈ బ్లడ్ గ్రూపింగ్‌వారికి ఉపయోగపడుతుందన్నారు. ప్రధా నోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా రెడ్‌క్రాస్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం బ్లడ్ గ్రూపింగ్ చేసిన ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థకు సంబంధించిన జ్యోతి, మల్లికార్జున, ఉపాధ్యాయురాలు గీతామాధురి, ఉన్నారు.

## బాల మేధావులు పోటీ ప్రపంచంకు అనుగుణంగా ఎదగాలి





**కోవూరు ఫిబ్రవరి27ప్రభాతవార్త :** కోవూరులోని కోనమ్మతోటలో ఉన్న న్యూలిటిల్ ఫ్లవర్ ఆంగ్ల మాధ్యమ పాఠశాలలో శుక్రవారం సైన్స్‌డే కా ర్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించారు. ఈ సైన్స్ డే కార్యక్రమాన్ని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల మేధావులు ఈ పోటీ ప్రపంచానికి అనుగుణంగా ఎదగాలని పిలుపునిచ్చారు. గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం శాస్త్ర సాంకేతిక రంగాల్లో ఎంతోమంది రాణిస్తున్నారన్నారు. మహానుభావులు ఏపీజే అబ్దుల్ కలాం, నెల్లూరుకు చెందిన గుండ్రా సతీష్‌రెడ్డి లాంటి వారిని ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు ముందుకు రావాలన్నారు. ప్రస్తుత పోటీ రంగంలో పిల్లలకు నాణ్యమైన విద్యను అందిస్తూ గత పాతిక సంవత్సరాలుగా పదవ తరగతిలో నూరుశాతం ఫలితాలు సాధిస్తున్న కరస్పాండెంట్ కిషోర్, డైరెక్టర్ అనితలను ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. మండల స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అశోక్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు కేవలం విద్యే కాకుండా పలు రంగాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయడం వలన విద్యార్థుల్లో దాగి ఉన్న అనేక నైపుణ్యాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. పతి విద్యార్థి ప్రాథమిక దశ నుంచి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాంక్ష తప్పనిసరిగా ఉండాలన్నారు. కలలు కనడమే కాకుండా వాటిని సాకారం చేసుకునే దిశగా ముందుకు సాగాలన్నారు. శాస్త్రవేత్తలను ఆదర్శంగా తీసుకుని ఉపాధ్యాయులు చెప్పే ప్రతి అంశాన్ని ఆకళింపు చేసుకుని వారిని గౌరవించాలన్నారు. కరస్పాండెంట్ వై. నందకిషోర్ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో రోబోటెక్‌ను మా పాఠశాలలో ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లల్లో దాగి ఉన్న నైపుణ్యాలను ఎప్పటికప్పుడు పరిశీలించి వాటిని మెరుగుపరిచేలా తాము, తమ ఉపాధ్యాయులు ఎంతగానో కృషి చేస్తున్నామన్నారు. గత 25 సంవత్సరాలకు పైగా మా పాఠశాల విద్యార్థులు ప్రస్తుతం అనేక రంగాల్లో ఉన్నారని, ముఖ్యంగా ఐపీఎస్, ఐఏఎస్, రాజకీయ రంగంలోకి విద్యార్థులు వెళ్లాలన్నదే నా ప్రగాఢ వాంచ అని ఈ సందర్భంగా తెలిపారు.

**ఆకట్టుకునా సైన్స్ ప్రయోగాలు** ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ప్రయోగాలు తల్లిదండ్రులను, ప్రజాప్రతినిధులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. సుమారు 200 పైగా ప్రయోగాలు చేసి విద్యార్థులు అబ్బురపరిచారు. మంచి ప్రయోగం సాధించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినం దించారు. టీడీపీ నేతలు సూరిశెట్టి శ్రీనివాసులు, విన్నకోట రాధాకృష్ణ ఫిరోజ్ ఖాన్, విజయ్‌కుమార్, ప్రధా నోపాధ్యాయులు జి. కోటయ్య, పాఠశాల ఇన్‌చార్జి బాలు, ప్రధానోపాధ్యాయిని విజయ, కళ్యాణి, తల్లిదండ్రులు ఉన్నారు.

## తెలుగుదేశం పార్టీతోనే వడ్డెరల సంక్షేమం సాధ్యం

### - ఆంధ్రప్రదేశ్ వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మల్లి ఈశ్వర్



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీతోనే వడ్డెరల సంక్షేమం సాధ్యమవుతుందని ఆంధ్రప్రదేశ్ వడ్డెర అభివృద్ధి సంక్షేమ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మల్లి ఈశ్వర్ అన్నా రు. నగరంలోని అర్ అండ్ బి అతిథి గృ హంలో శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో మా ట్లాడుతూ నెల్లూరులో వడ్డెర భవన్ నిర్మించాలని వడ్డెర కులస్తులు కోరారని, ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నెల్లూరులో వడ్డెర సంక్షేమ భవన్ నిర్మాణానికి పూనుకుంటామని చెప్పారు. వడ్డెరలను చైతన్య పరిచి వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అంద చేయడానికి వారి సమస్యలను తెలుసుకుని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి జిల్లాల పర్యటనలకు వెళ్తున్నా మన్నారు. ప్రభుత్వం బీసీ సంక్షేమానికి రూ. 51 వేల కోట్లు కేటాయించిందని, దీంతో వడ్డెరలతో పాటు బీసీ కులాల వారందరికి ఎంతో మేలు కలుగుతోందని చెప్పారు. ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చి బడుగు బలహీన వర్గాల వారికి ఇతోధికంగా సేవలందింస్తోందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం 34 శాతంగా పున్న బీసీ రిజర్వేషన్లను 16 శాతానికి తగ్గించి బీసీలకు తీవ్ర అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత 34 శాతం రిజర్వేషన్లను అమలు చేయడానికి రాజీవ్ రంజన్ మిషన్ ఏర్పా టు చేసి అమలు దిశగా చర్యలు తీసుకుంటోందన్నారు. మైనింగ్లో వడ్డెరలకు 15 రిజర్వేషన్లు ఇవ్వడానికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఆదరణ పనిముట్లను బీసీలకు అందచేయనున్నారని చెప్పారు. బీసీల కోసం అమలు చేస్తున్న పథకాలన్నీ వడ్డెరలకు అందుతున్నాయని సంతోషం వ్యక్తం చేశారు. వడ్డెరల నవ అస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నామని చెప్పారు. వమైన పిల్లలు ఉన్నత చదువులు చదువుకునేందుకు ప్రోత్సాహిస్తున్నామని చెప్పారు. శనివారం వడ్డెర సంక్షేమ బోర్డు సమావేశం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో సర్థంలో సమస్యలతో పాటు, స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు, ఇతర అంశాలను చర్చించి పలు నిర్ణయాలను తీసుకుంటామని ఉచ్చారు. ఈ సమా వేశంలో వడ్డెర కార్పొరేషన్ డైరెక్టర్లు బత్తల కృష్ణయ్య, వల్లేపు మునుసామి, తమ్మిశెట్టి రమాదేవి, జెర్రీ పెట్టి మహాలక్ష్మి, జిల్లా టీడీపీ నేతలు ఉప్పు భాస్కర్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, బండి ప్రసాద్, గుంజి సుధాకర్, చల్ల మాలాద్రి, వల్లెపు వెంకటప్రసాద్, వేమాల గోపి, డిఆర్ ఇందిరా, భవాని, వల్లెపు రజిని, వేమాల భవాని, బెల్లంకొండ రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల ఎదుగుదల- వికాసం తల్లిదండ్రుల బాధ్యత

### మెడికవర్ హాస్పిటల్ డాక్టర్ ఉదయ కీర్తి



**నెల్లూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త - వైద్యం** పిల్లల ఎదుగుదల, వికాసం అనేవి ప్రతి కుటుంబానికి ఆనందాన్నిచ్చే అంశాలు. బిడ్డ పుట్టిన మొదటి క్షణం నుంచి ప్రతి చిన్న మార్పు తల్లిదండ్రులకు ప్రత్యేకమైన అనుభూతిని కలిగిస్తుంది. అయితే పిల్లల ఎదుగుదల అనేది కేవలం ఎత్తు, బరువు పెరగడమే కాదు, అది వారి మెదడు పనితీరు, భావోద్వేగ స్థితి, నేర్చుకునే సామర్థ్యం, సామాజిక ప్రవర్తన వంటి అనేక అంశాలను కలిగిన సమగ్రప్రక్రియ. తొలి ఐదు సంవత్సరాల ప్రాముఖ్యత వైద్యశాస్త్ర ప్రకారం, ముఖ్యంగా పీడియాట్రిక్స్ విభాగం తెలిపినట్లుగా, ఒక బిడ్డ జీవితంలో తొలి ఐదు సంవత్సరాలు అత్యంత కీలకమైనవి. ఈ కాలం లోనే మెదడు వికాసం సుమారు 90శాతం వరకు పూర్తవుతుంది. ఈ దశలో పిల్లలు చూసేది, వినేది, అనుభవించేది వారి భవిష్యత్తు వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుతుంది. అందువల్ల ఈ దశలో సరైన పోషణ, ప్రేమాభిమానాలు, ప్రోత్సాహం అత్యంత అవసరం.

**గ్రోత్, డెవలప్‌మెంట్ మధ్య తేడా:** గ్రోత్ అంటే శారీరక ఎదుగుదల.. ఎత్తు, బరువు, తల చుట్టుకొలత వంటి అంశాలు. వీటిని వైద్యులు గ్రోత్ చార్ట్స్ ద్వారా కొలుస్తారు. డెవలప్‌మెంట్ అంటే మానసిక, భావోద్వేగ, సామాజిక, భాషా వికాసం. పిల్లలు వయసుకి తగినట్లుగా బోర్లా పడటం, కూర్చోవడం, నడవడం, మాటలు మాట్లాడటం వంటి దశలను డెవలప్‌మెంట్ మైల్స్‌టోన్స్ అంటారు. ఉదాహరణకు సాధారణంగా 6 నెలల వయసులో బిడ్డ బోర్లా పడటం, 9 నెలలకు కూర్చోవడం, ఒక సంవత్సరం వయసులో అడుగులు వేయడం ప్రారంభిస్తారు. రెండు సంవత్సరాల వయసులో చిన్న వ్యాక్యాలు మాట్లాడడం ప్రారంభిస్తారు. ఈ దశల్లో గణనీయమైన ఆలస్యం ఉంటే జాగ్రత్త అవసరం.

**పిల్లల ఎదుగుదలపై ప్రభావం చూపే ప్రధాన అంశాలు: పోషకాహారం:** పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలకు సమతుల్య ఆహారం అత్యవసరం. ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, కొవ్వులు, విటమిన్లు, ఖనిజ లవణాలు సమపాళ్లలో ఉండాలి. ప్రోటీన్లు కండరాల అభివృద్ధికి సహాయపడతాయి. కాల్షియం, విటమిన్ డి ఎముకల బలానికి అవసరం. ఐరన్ మెదడు వికాసానికి ముఖ్యమైంది. తల్లిపాలు బిడ్డకు మొదటి ఆరు నెలలు ఉత్తమమైన ఆహారం. తరువాత వయసుకి తగిన సప్లిమెంటరీ ఫుడ్స్‌ను పరిచయం చేయాలి

**నిద్ర:** నిద్రలోనే శరీరంలో గ్రోత్ హార్మోన్ విడుదల అవుతుంది. అందువల్ల పిల్లలకు తగినంత నిద్ర అవసరం. శిశువులకు రోజుకు 14-16 గంటల నిద్ర, ప్రీ స్కూల్ పిల్లలకు 10-12 గంటల నిద్ర అవసరం. నిద్రలేమి పిల్లల ఎదుగుదలపై ప్రతికూల ప్రభావం చూపుతుంది.

**ప్రేమతో కూడిన పర్యావరణం:** పిల్లలతో గడిపే సమయం వారి మానసిక వికాసానికి కీలకం. తల్లిదండ్రులు మాట్లాడటం, కథలు చెప్పడం, ఆటలు ఆడించటం వంటి కార్యకలాపాలు పిల్లల భాషా, సామాజిక నైపుణ్యాలను పెంపొందిస్తాయి. మొబైల్ ఫోన్లు, టెలివిజన్‌లకు అతిగా అలవాటు చేయడం మంచిది కాదు.

**డెవలప్‌మెంట్ డిలే అంటే ఏమిటి:**

పిల్లలు వయసుకు తగిన మైల్స్‌టోన్స్‌ను సాధించడంలో గణనీయమైన ఆలస్యం ఉంటే దాన్ని డెవలప్ మెంట్ డిలే అంటారు. ఉదాహరణకు.. ఒక సంవత్సరం దాటినా నిలబడకపోవడం రెండు సంవత్సరాల వయసులో కూడా స్పష్టంగా మాట్లాడకపోవడం పిలిచినా స్పందించకపోవడం. ఇతర పిల్లలతో కలవకపోవడం ఇలాంటి లక్షణాలు గమనించిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా పీడియాట్రిషియన్‌ను సంప్రదించడం అవసరం. తొందరగా గుర్తిస్తే సరైన చికిత్స, థెరపీ ద్వారా మంచి ఫలితాలు సాధ్యమవుతాయి.

**తల్లిదండ్రుల పాత్ర:** పిల్లల ఎదుగులలో తల్లిదండ్రుల బాధ్యత అత్యంత ప్రధానమైంది. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలి. టీకాలు సమయానికి వేయించాలి. సమతుల్య ఆహారం అందించాలి. పిల్లలతో సమయం గడపాలి. వారి భావోద్వేగాలను గౌరవించాలి. పిల్లలను ఇతరులతో పోల్చడం మంచిది కాదు. ప్రతి బిడ్డ ఎదుగుదల ప్రత్యేకమైంది. ఓర్పు, ప్రేమ, ప్రోత్సాహం ఉంటే పిల్లలు సహజంగా వికసిస్తారు. పిల్లల ఎదుగుదల అనేది ఒక నిరంతర ప్రయాణం. శారీరకంగా బలంగా, మానసికంగా చురుకుగా, సామాజికంగా సమతుల్యంగా ఎదగాలంటే సరైన పోషణ, తగిన నిద్ర, ప్రేమతో కూడిన వాతావరణం అవసరం. చిన్న జాగ్రత్తలు పెద్ద మార్పులు తీసుకువస్తాయి. తల్లిదండ్రుల చైతన్యం, సమయానుకూల వైద్య సలహాద్వారా ప్రతి బిడ్డ భవిష్యత్తును ఆరోగ్యవంతంగా, ఆనందంగా తీర్చిదిద్దవచ్చు.

## జనసేన ప్రతి ఒక్క కార్యకర్త సభ్యత్వం తీసుకోవాలి

### - నెల్లూరు పార్లమెంట్ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసులు



**వింజమూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** జనసేన పార్టీ ప్రతి కార్యకర్త శాశ్వత సభ్యత్వ నమోదు తీసుకో వాలని తాడేపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్, నెల్లూరు పార్లమెంటరీ జనసేన పార్టీ ఇన్‌చార్జి బొలిశెట్టి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం స్థానిక వీఆర్ ఫంక్షన్ ప్లాజాలో ఉదయగిరి నియోజకవర్గ పీఓసీ సభ్యులు కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమంకు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జనం మెచ్చిన నాయకునిగా గుర్తింపు పొందారని, జనం జనసేన పార్టీకి జేజేలు కొడుతున్నారని ఆయన తెలిపారు. కేంద్రంలో మంచి ఆదరణ కలిగిన నాయకునిగా ఆయన పేరు పొందారన్నారు. గతంలో ఏ ప్రాంతం చూసినా అభివృద్ధికి నోచుకోలేదని అలాంటిది పవన్ కళ్యాణ్ వచ్చిన తర్వాత ప్రతి ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకుని వారి అవసరాలను సమస్యలను తీరుస్తూ జనసైనికులకు మరింత ఉత్సాహాన్ని కల్పిస్తున్నారన్నారు. అలాంటిది జనసేన పార్టీ నాయకులు చేసే సభ్యత్వం ఆయనకు మరింత బలాన్ని ఉత్సాహాన్ని అందిస్తుందని తెలిపారు. కేవలం ఇన్సూరెన్స్ కోసమే కాకుండా పార్టీ భవిష్యత్తు కోసం జనసైనికులు క్షేమం కోసం ప్రతి ఒక్కరూ సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. పవన్ కళ్యాణ్ ముఖ్యంగా ఏకార్యకర్తకు ఇబ్బంది కలగకూడదని ఎప్పుడూ కోరుకుంటారన్నారు. కాబట్టి ప్రతి కార్యకర్త ఒక జనసైనికుల ముందుకు కదిలి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు సిటీ ఇన్‌చార్జి దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాష్ట్ర కార్యదర్శి చందవరపు విజయరామిరెడ్డి, రాయలసీమ జోన్ వన్ ఇన్‌చార్జి కమతం శ్రీనివాసులు, ఆత్మకూరు, కోవూరు ఇన్‌చార్జిలు నలిశెట్టి శ్రీధర్, శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ వనిపెంట హైమావతి, ఎంపీటీసీ సభ్యురాలు సాధం మౌనిక, స్థానిక నాయకులు జిల్లెల్ల కొండలరావు, జిల్లెల్ల రాజా, విజయ్ కుమార్, ఇమ్రాన్, ఏడుకొండలు, 8 మండలాల కన్వీనర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధార్థా జూనియర్ కళాశాలలో మెగా జాబ్ మేళా



**బుచ్చి ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపు ణ్య సంస్థ ఆధ్వర్యంలో సిద్దార్థ జూనియర్ కాలేజీ, రైన్‌బో స్కూల్ ఆవరణంలో మెగా జాబ్ మేళా నిర్వహించడం జరి గింది. ఈ జాబ్ మేళాను చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రారంభించారు. జాబ్ మేళాలో 16 కంపెనీలు పాల్గొని నిరు ద్యోగులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ సుప్రజా మురళీ మాట్లాడుతు జాబ్ మేళాను యువత సద్వినియోగం చేసుకో వాలని అన్నారు .రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు స్కిల్ డవలప్‌మెంట్ గురించి మాట్లాడుతుంటారని చెప్పారు. కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అనేక జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పంచడం జరిగిందని అన్నారు. ఈ ఇంటర్వ్యూలో 185 మంది నిరుద్యోగులు పాల్గొన్నారు. 82 మంది ఉద్యోగాలకు ఎంపిక కావడం జరిగింది మరో 10 మందికి తదుపరి ఇంటర్వ్యూకి పంపడం జరుగుతుంది. ఎంపిక కాబడిన నిరుద్యోగులకు ఆయా కంపెనీల ప్రతినిదుల ద్వారా నియామక ఉత్తర్వులు అందించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీ షేక్ అబ్దుల్ ఖయ్యూం, వైస్ చైర్మన్లు పఠాన్ నస్రీన్, వైస్ చైర్మన్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి, వవ్వేరు బ్యాంకు చైర్మన్ దొడ్ల విజయలక్ష్మి, కౌన్సిలర్లు తాళ్ళ వైష్ణవి, కత్తినాగరాజు, బెల్లం మల్లారెడ్డి, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు, జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు ఎంవి శేషయ్య, సిద్దార్థా జూనియర్ కళాశాల ప్రిన్సిఫల్ బాలకృష్ణా, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు శ్రీదర్, మైనార్టీ నాయకురాలు షేక్ షర్వీన్, సీనియర్ నాయకులు వల్లూరు రాఘవరెడ్డి, రేబాల నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, కో క్లస్టర్ ఇంచార్జిలు దశరద్, దుగ్గి శెట్టి హరినాద్, కౌన్సిలర్ రాచూరు సత్యనారాయణ, వవ్వేరు నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మైనార్టీనాయకులు షటాన్ మహబూబాషా, షబ్బీర్ పలువురు టిడిపినాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సాయి విద్యానికేతన్ పాఠశాల ఐదవ వార్షికోత్సవం



**గూడూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** సాయి విద్యాని కేతన్ పాఠశాల స్థాపించిన నాటి నుండి ప్రతి సంవ త్సరం ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నామని ఇంకా మరికొన్ని ప్రాంతాల్లో బ్రాంచ్‌లు త్వరలో ఏర్పాటు చేస్తు న్నామని పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు వెల్లడించారు. గూడూరు పట్టణంలోని డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్లో సాయి విద్యాని కేతన్ పాఠశాల ఐదవ వార్షికోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహిం చారు. విద్యార్థినీ విద్యార్థుల ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. తల్లిదండ్రులు విద్యార్థిని విద్యార్థులతో డిఎన్‌ఆర్ కమ్యూనిటీ హాల్లో సందడి వాతా వరణం నెలకొంది. కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన నాటి నుండి ఉత్తమ విద్యను అందిస్తూ గత సంవత్సరం స్టేట్ ర్యాంకు కూడా సాధించడం జరిగిందని గుర్తు చేశారు. అదే విధంగా జూనియర్ కాలేజీలో ఈ సంవత్సరం జెఈఈ మెయిన్స్‌లో ఐదుగురు విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని రాబోయే రోజుల్లో మరికొన్ని ప్రాంతాల్లో బ్రాంచ్‌లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు ఇలాగే తమకు సహకారం అందించాలని కోరారు.

## సంగం మేశ్వరుని సన్నిధిని పరిశీలించిన రాష్ట్ర స్థపతి



**సంగం ఫిబ్రవరి 27 ప్రభాతవార్త** సంగంలోని సంగమేశ్వరాలయంను దేవదాయశాఖ రాష్ట్ర స్థపతి మహేశ్వరప్ప ఆలయ ఇఒ రఘురామయ్యతో కలిసి పరిశీలన చేశారు. ఆలయ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి దేవాదాయ శాఖకు నివేదిక అందజేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కోటు రమణారెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, వేమా మల్లికార్జున రావు తదితరులున్నారు.

## ఏసీ మార్కెట్లో అడుగడుగునా అడ్డంకులే



**నెల్లూరు అగ్రికల్చర్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** ఏసీమార్కెట్ లోపలికి వెళ్లాలంటే వాహనాలను తప్పించుకుంటూ అడ్డంకులు దాటుకుంటూ వెళ్ళాలి. మార్కెటింగ్ శాఖ సిబ్బంది విధుల్లో ఉ న్నా, ద్విచక్ర వాహ నాలకు ఏసీ మార్కెట్, పార్కింగ్ ప్లేస్‌లా తయారవుతోంది. ఒక వైపు దుకాణదారులు అంగళ్లను ముందుకు జరిపి వ్యాపారాలు సాగిస్తుంటే మరోవైపు ద్విచక్ర వాహనాలు మిగిలిన ప్లేస్‌ని ఆక్రమిస్తున్నాయి. దీంతో మార్కెట్‌లో అడుగు తీసి అడుగు వేసేందుకు కూడా దారి లేని పరిస్థితి నెలకొంటుంది. ఒక్కో సారి పగటి పూట కూడా మార్కెట్ లోపల లారీలను నిలిపి కూరగాయాలను అన్‌లోడింగ్ చేస్తూ ఉండడం దుకాణాల మధ్యనే వాహనాలను పార్కింగ్ చేయడం, నిత్యం జరుగుతున్న పక్రియే. మార్కెట్ లోపల ఎటు చూసినా వాహనాలే దర్శనమిస్తూ అడ్డంకిగా మారడం, మరోవైపు దుకాణదారులు పరిధికి మించి షాపులను ముందుకు జరిపి వ్యాపారాలు సాగిస్తూ ఉండడంతో కొను గోలుదారులు మార్కెట్ లోపలికి రావాలంటేనే ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. పగటిపూట భారీ వాహనాలకు అనుమతి లేకున్నా నిబంధనలకు విరుద్ధంగా లారీలు మార్కెట్ లోపల అన్‌లోడింగ్ చేస్తు న్నాయి. గతంలో పని చేసిన జాయింట్ కలెక్టర్లు అప్పుడప్పుడు ఏసీ మార్కెట్‌ను సందర్శించి నిబంధన లను అతిక్రమించిన వ్యాపారస్తులకు తమ సూచనలు, సలహాలు ఇచ్చివ్యాపారాలు సజావుగా జరిగేలా చర్యలు చేపట్టేవారు. ప్రస్తుతం ఆ స్థాయి అధికారులు విధుల్లో బిజీగా ఉంటూ తనిఖీలకు కూడా రాలేని పరిస్థితులు ఉండడంతో వ్యాపారస్తులు చెప్పిందేధర, మేమాక్రమించుకున్న వరకు మా పరిదే అన్నచందంగా మార్కెట్ పరిస్థితి తయారైంది. ఉన్నతాధికారులు సందర్శించి ఏసీ మార్కెట్ లోపల కొనుగోలు దారులు ప్రశాంత వాతావరణంలో కూరగాయలను కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

## ఎన్‌ఎంసి ఉద్యోగస్తులు ఏవోకు చిరు సత్కారం



**నెల్లూరు కలెక్టరేట్, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** శనివారం కలెక్టరేట్ పరిపాలనఅధికారి తుమ్మ విజయ్‌కు మార్ రిటైర్మెంట్ అవుతున్న సందర్భంగా కలెక్టరేట్లో విధులు నిర్వ హిస్తున్న ఎన్ ఎంసి ఉద్యోగస్తులు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో ఏవో విజయ్ కుమార్‌కు ఘనంగా సత్కరించారు. ఆయనకు శాలువా కప్పి ఫోటోఫ్రేమ్ బహుకరించి చిరు సత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ కేర్ టేకర్ సల్లావుద్దీన్, జూనియర్ అసిస్టెంట్ శ్రీకాంత్‌తో పాటు ఎన్ ఎంసి సిబ్బంది వంశీ కృష్ణ, నిషాద్, ఆర్ మహేష్ బాబు, జి. మహేష్, దినేష్, అఫ్రోజ్, భారత్, ఇర్ఫాన్, రషీద్, శ్రీహరి పాల్గొన్నారు.

## గ్రామాల్లో పూర్తి స్థాయిలో పారిశుద్ధం ప్రత్యేక దృష్టి



**చిల్లకూరు, ఫిబ్రవరి 27, ప్రభాతవార్త** గ్రామాల్లో అధికారులు పూర్తిస్థాయిలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని నెల్లూరు జడ్పీ సీఈవో ఎల్. శ్రీధర్ రెడ్డి అన్నారు. శుక్రవారం చిల్లకూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుధ్యం సక్రమంగా జరుగుతుందా లేదా అన్న దానిపై అధికారులకి తెలుసుకున్నారు. నూరు శాతం ఇంటి ఎన్ను వసూలు చేయాలని, కుళాయి పనులు, లైసెన్స్ ఫీజులు, వసూలు చేయాలని, ప్రతి ఇంట్లో ఉన్న సభ్యులు వివరాలు సేకరించి దాని ప్రతి దృష్టికి తీసుకెళ్లాలని అక్కడ నుండి కార్డు రూపంలో రావడం జరుగుతుందని ఇంట్లో ఏ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వర్తించాలన్న ఈ కార్డు ద్వారానే జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఉన్నటువంటి ఓటర్ లిస్ట్‌ని ఆధారంగా పంచాయతీల్లో ఓటరు జాబితాను తయారు చేయడం, కెవైసి అప్డేట్ చేయడం ప్రతి గ్రామంలో వాహనాల వివరాలు సేకరించుట తదితర సర్వేల గురించి వేగవంతంగా చేపట్టాలన్నారు. అనంతరం రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గోపి సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లూరు జిల్లా రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగుల సంక్షేమ సంఘం 12వ సర్వసభ్య సమావేశం



**నెల్లూరు, ఫిబ్రవరి 26, ప్రభాతవార్త-వైద్యం :** ఆదివారం నాడు, నెల్లూరులోని విద్యుత్ భవన్ ప్రాంగణంలో ఉన్న స్కాడా కార్యాలయంలో నిర్వహించనున్నట్లు సంఘం నాయకులు పి.ఎస్. అనిల్ కుమార్ ఒక ప్రకట నలో తెలిపారు. ఈ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథులుగా APSPDCL చైర్మన్ మేనే జింగ్ డైరెక్టర్ శివశంకర్ లోతేటి ఐఏఎస్ , అలాగే సంస్థ పూర్వపు చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్లు కె.రంగనాథం పి.గోపాల్ రెడ్డి పాల్గొన నున్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా సూపరిం టెండింగ్ ఇంజనీర్ కె.రాఘ వేంద్రంతో పాటు జిల్లాలోని రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో ఈ సమావేశానికి హాజరవుతారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రిటైర్డ్ ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చలు జరగనున్నట్లు తెలిపారు.

## నూరు శాతం పన్నులు వసూలు కావాలి



**కోవూరు ఫిబ్రవరి 27 ప్రభాతవార్త..** జిల్లాలోని అన్ని పంచాయతీలు మార్చి 14 తేదీల్లోగా నూరు శాతం పనులు వసూలు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా పంచాయతీ అధికారి వసుమతి పేర్కొన్నారు కోవూరు పంచాయతీ కార్యాలయాన్ని శుక్రవారం రాత్రి ఆమె ఆకస్మికంగా పరిశీలన చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి పంచాయతీలో గ్రామస్తులు పూర్తిస్థాయిలో పంచాయతీకి సహకరించి సకాలంలో పన్నులు కట్టేలా తగు చొరవ తీసుకోవాలన్నారు.. పంచాయతీ కార్యదర్శులు కూడా ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రతిరోజు ఒక లక్ష్యాన్ని నిర్ణయించుకొని దానిని పూర్తిస్థాయిలో వసూలు చేసేలా దృష్టి పెట్టాలన్నారు పన్నులు సకాలంలో వసూ ళ్లుఅయితేనే గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా మారేందుకు పూర్తి స్థాయిలో అవకాశం ఉంటుందన్నారు దీన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు కూడా. పంచాయతి కి చెల్లించాల్సిన ఇంటి పనులు కుళాయి పన్నులు సకా లంలో చెల్లించాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు డిపిఓ గ్రామంలో పర్యటించి ముగ్గురు దగ్గర అప్పటి కప్పుడు ఆన్లైన్లో పన్నులు చెల్లించేలా చొరవ చూపారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు సీనియర్ వార్డు సభ్యులు అశోక్ కుమార్ బిల్ కలెక్టర్ లు ఉన్నారు

## సిసిరోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలసి తనిఖీ చేసిన కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :** నెల్లూరు నగర పాలకసంస్థ కమిషనర్ వై.నందన్ పారిశుద్ధ్య నిర్వహన పనుల పర్యవేక్షణలో భాగంగా స్థానిక 51, 52 డివిజన్లలోని రంగనాయకుపేట, సంతపేట మద్యలో జరుగుతున్న ఎండ్‌టుఎండ్ సిసి రోడ్డు నిర్మాణ పనులను అధికారులతో కలసి శుక్రవారం తనిఖీ చేశారు. రోడ్డు నిర్మాణ పనులతో పాటు డ్రైన్ కాలువలను అనుసందానించే క్రమంలో నిర్దేశిం చిన నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా కాంట్రా క్టర్లు పాటించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని కమిషనర్ ఆదేశించారు. డ్రైను కాలు వలపై ఎలాంటి మెట్లు, ర్యాంపులు ఇతర నిర్మాణాలు, దుకాణాలు ఏర్పాటు చేయకుండా పర్యవేక్షించాలని పట్టణ ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. కప్పిర శ్రీనివాసులు, నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ, రహంతుజానీ, టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవ్ కాలువల నిర్మాణం పనులను తనిఖీ చేసిన కమిషనర్




**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 27 ప్రభాతవార్త :**నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.నందన్ పారిశుద్ధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా 37వ డివిజన్ రామ్ నగర్, సిసిఎస్ నగర్ ప్రాంతాలలో అధికారులతో కలసి శుక్రవారం పర్యటించారు. డివిజన్ పరిధిలో జరుగుతున్న నూతన సిసి రోడ్డు నిర్మాణ పనులు, డ్రైవ్ కాలువల నిర్మాణ పనులను కమిషనర్ తనిఖీ చేశారు. స్థానికంగా జరుగుతున్న డ్రైన్ కాలువల పూడికతీత పనులను పర్యవేక్షించారు. డివిజన్ పరిధిలోని వివిద భవనాలనకు అసిస్మెంట్ డిమాండ్లను తనిఖీ చేసి భవనం కొలతలతో సరిపోల్చారు. పట్టణ ప్రణాళికా విభాగం అనుమ తులు లేని భవనాలు అన్నింటిని బిపిఎస్ పథకం ద్వారా క్రమ బద్ధీకరించుకునే అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారులను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బొబ్బల శ్రీనివాస్ యాదవ్ నెల్లూరు నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం, టౌన్‌ప్లానింగ్, రెవెన్యూ విభాగం అధికారులు, వార్డు సచివాలయ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.